జమీందారు

ESTD. 1930
Regd. No. H. NL. 18
సంపుటి: 58 సంచిక: 6
18-12-1987
శుక్రవారం
12 పేజీలు రూపాయి

స్థాపకులు: నెల్లూరు వెంకట రామారావుగారు • • • మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీనివాసమూర్తి

రామారావు పతనం శీనయ్య కలేనా?

(హైదరాబాదు వర్తమానం)

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి ఓ వైపు తన కర్మవీరత, మరోవైపు అపెండిక్స్ ఆపరేషన్‌తో పాల్గొంటున్నారు. ఉదయంవేళ అపెండిక్స్ సమావేశాలలో పాల్గొని, సాయంత్రంవేళ పబ్లిసిటీలోని తన కేంద్రంలో అతుల అపాకంగ నళంలో పాల్గొంటున్నారు. శ్రీనివాసులు రెడ్డికి ఇప్పుడు ఎక్కడలేని ఓపిక వచ్చి వచ్చింది. మామూలుగా అయన ఆరోగ్యం అంతంత మాత్రమే! అయినా శ్రీ రామారావుపైన, అయన మంత్రివర్గం పైన తనకి శ్రీనివాసులరెడ్డి విస్తృతంగా కర్మవీర చేస్తున్నాగ. అయన నళంకు ఆయన నళంకు ఎక్కువగా తరలి వస్తున్నారు. స్థానిక కాంగ్రెస్‌వారులు ఆయన నళంకు వస్తున్నారు. ప్రాణిక కాంగ్రెస్‌వారులు ఆయన నళంకు తరలిస్తున్నారు.

తన కేంద్రం కర్మవీర ముగిసిన తర్వాత శ్రీనివాసులరెడ్డి ఇక చేయ గలిగింది ఏమిటి! అవుతలి ఆయన వేడి చేడిగా ఆవేశం వస్తున్నారు. తన కేంద్రాలలో కాబట్టి ఆయన నళంకు ఈ విధంగా ఆవేశంతో ఆశ్చర్యం లేదు రామారావు ప్రభుత్వానికి బద్ధ వ్యతిరేకులైన విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికవర్గానికి ప్రజాస్వీకరించడానికి ఆవేశం వస్తున్నారు. తన కేంద్రాలలో కాబట్టి ఆయన నళంకు ఈ విధంగా ఆవేశంతో ఆశ్చర్యం లేదు రామారావు ప్రభుత్వానికి బద్ధ వ్యతిరేకులైన విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికవర్గానికి ప్రజాస్వీకరించడానికి ఆవేశం వస్తున్నారు. తన కేంద్రాలలో కాబట్టి ఆయన నళంకు ఈ విధంగా ఆవేశంతో ఆశ్చర్యం లేదు రామారావు ప్రభుత్వానికి బద్ధ వ్యతిరేకులైన విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికవర్గానికి ప్రజాస్వీకరించడానికి ఆవేశం వస్తున్నారు.

తన కేంద్రాలలో కాబట్టి ఆయన నళంకు ఈ విధంగా ఆవేశంతో ఆశ్చర్యం లేదు రామారావు ప్రభుత్వానికి బద్ధ వ్యతిరేకులైన విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికవర్గానికి ప్రజాస్వీకరించడానికి ఆవేశం వస్తున్నారు.

కేంద్ర విచారణ సంఘం భయమే తెలుగు నాయకులను వణికిస్తున్నది!

తన కేంద్రాలలో కాబట్టి ఆయన నళంకు ఈ విధంగా ఆవేశంతో ఆశ్చర్యం లేదు రామారావు ప్రభుత్వానికి బద్ధ వ్యతిరేకులైన విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికవర్గానికి ప్రజాస్వీకరించడానికి ఆవేశం వస్తున్నారు.

సింహపురి పౌరులకొక తియ్యటివార్త - మీ సేవకై మేము తయారై వచ్చేశాం!

బేకింగ్ కళలో నిష్ణాతులు, సందర్భానికి తగిన రుచికర కేకులందించే నిపుణులు

బొసాటో బ్రదర్స్ (మద్రాసు)

ఈరోజే నెల్లూరుకు విచ్చేశారు!

ఇకనుంచి మీరు.....

అప్పుడే ఓవన్ నుంచి దిగిన కాజాబ్రెడ్ అందుకోవచ్చును
వేడి వేడి బన్స్, రోల్స్, సూప్ స్టిక్స్, క్రిస్పీకుకీస్
అరగించవచ్చు.
కాఫీలంటే కోరిన కేక్స్, కోరిన రుచులలో పొందవచ్చు
సంతర్పణలైనా, సమయమెక్కువైనా ..... చెప్పేశా,
పిస్తాతియో, స్ట్రాబెర్రి, చాకొలేట్ వంటి రుచులేవి కావలసి
వున్నా, మీ మనసుమెచ్చే అలంకారంతో,
హార్డిక శుభాకాంక్షల అచ్చుతో అందిస్తాం!



FEEL LIKE A PRINCE ON YOUR BIRTHDAY

ఇష్టపడేవన్నీ .....

మీకు తియ్యటి మిఠాయిలు, పాస్ట్రీలు, స్వీట్లు,
కలోలెట్‌లంటే ఇష్టమైతే ఒక్కటేగాదైనా చెప్పకుండా
మా ముంగిటకు రండి!
ఒక్కమాటలో చెప్పాలంటే
మీ వినోదాన్ని ఇనుమడింపజేయడమే మా ధ్యేయం.
జన్మదిన సందర్భంలో ఉమిందారైన అనుభూతి పొందండి!
బొసాటో బ్రదర్స్ విశిష్ట విజ్ఞాన సంపద
మాకు ఎప్పుడూ తోడుగా వుంటుంది!

డిలర్‌షిప్ కావలసినవారు మాతో సంప్రదించండి.

కపర్ది బేకర్స్ & కన్ఫెక్షనర్స్ 23/1451, మెక్లీన్స్‌రోడ్ ప్రక్కన(పాత NCC ఆఫీస్)
ట్రంకురోడ్డు, నెల్లూరు-3 ఫోన్: 3404, 413

బొసాటో బ్రదర్స్ - ప్రతిష్ట ప్రసన్నతల సమ్మేళనం



స్వేచ్ఛకై తెలుగు తమ్ముళ్ళ వెంపర్లాట- ఎన్టీఆర్ కు ఎదురుగాలి మొదలైంది!

స్వతంత్రం కావాలని
మంత్రుల పట్టుదల
సంస్కరణాభిలాషలో
శాసన సభ్యులు
సంక్షోభ నివారణకు
జానారెడ్డి సూచనలు
ప్రతిపక్షం సవాళ్ళు
స్వపక్షంలో గుసగుసలు
హైకోర్టు విచారణలు-
ఈనెలంతా ఎన్టీఆర్ కు
అగ్నిపరీక్షలే!

తెలుగుదేశంలో శ్రీ ఎన్. టి. రామారావుకు ఎదురుగాలి మొదలైంది. పార్టీలో మంత్రులు, శాసనసభ్యులు గుసగుసలు మొదలు పెట్టారు. అప్పుడు అందరి దృష్టి ముఖ్యమంత్రి పైనే! ఆయన ఆలోచనలపైనే! ఆయన పని చేసే విధానంపైనే! రామారావు మారాలని, నిదానం తెలుగుదేశం నాయకులలో పెల్లుబుకుతున్నది. అది బహిరంగం కావడానికి ఎంతో సమయం పట్టకపోవచ్చు. తమ కెపాసిటీ పోకుండా చేశారని, ప్రతిపక్షం దృష్టిలో తాము చులకనై పోయామని మంత్రులు వాపోతున్నారు. కాంగ్రెస్ లో లోగా నాయకుడు తమ చిత్తం వచ్చిన రీతిలో మాట్లాడడానికి, వ్యవహరించడానికి స్వేచ్ఛ వున్నదని, ముఖ్యమంత్రినికూడా ధైర్యంగా విమర్శిస్తున్నారని తెలుగుదేశంలో ...... ఏదో, గట్టిగా ...... చేస్తే ఒకతప్పు, చేయకపోతే ఒకతప్పుగా తమ స్థితి తయారయింది పెట్టినవిధంగా వున్నదని మంత్రులు బాధపడుతున్నారు. విప్లవాత్మక సంస్కరణలు తెలిపిన ఈ అవకాశాన్ని పార్టీలో ప్రజాస్వామ్య పద్ధతులను ప్రవేశ పెట్టడానికి, మరింత స్వేచ్ఛగా, స్వతంత్రంగా పనిచేసే స్థితులను కల్పించడానికి వినియోగించుకోవాలని కొందరు మంత్రులు, శాసనసభ్యులు పట్టుదలతో వున్నారు. పార్టీపై తిరుగుబాటు చేస్తారా? లేక సంస్కరణ పర్యవసానంగా వీరి ప్రయత్నాలు పరిమితం అవుతాయా? అన్న విషయం కొద్దిరోజులు గడిస్తేనేగాని తేలదు. ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ఆయన ...... చంద్రబాబునాయుడు వైఖరి మారడంపైకూడా వీరి ప్రయత్నాలు ఆధారపడివున్నాయి.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి బహిరంగంగా అన్నట్టు ...... దూరదృష్టి లోపం, భవనాల శాఖమంత్రి కూడా జానారెడ్డిపై పడింది. తెలుగుదేశం నాయకత్వం పనిచేసే పద్ధతులపై శ్రీ జానారెడ్డికి కొన్ని నిశ్చితాభిప్రాయాలు వున్నాయి. అలాకాకుంటే, ఇలా చేస్తే బాగుంటుందని ఆయనే ...... ఆయన చెప్పడంకూడా జరిగింది. ఇప్పుడు కూడా శ్రీ జానారెడ్డికి కొన్ని నిశ్చితాభిప్రాయాలు వున్నాయి. ప్రస్తుతం తెలుగుదేశం ఎదుర్కొంటున్న సంక్షోభ పరిస్థితులను అధిగమించడానికి పార్టీలో ప్రజాస్వామ్య పద్ధతులను ప్రవేశపెట్టడం, వివిధస్థాయిలలో ఇతర నాయకులకు స్వేచ్ఛతోకూడిన బాధ్యతలు అప్పగించడం అవసరమని ఆయనగట్టిగా అభిప్రాయపడుతున్నారు. శ్రీ రామారావుకు సన్నిహితులు, శ్రేయోభిలాషులు పలువురు కూడా ఇదే అభిప్రాయంతోవున్నారు. శ్రీ జానారెడ్డికి, వీరికి మధ్య సత్సంబంధాలుకూడా వున్నాయి. అందువల్ల శ్రీ రామారావు వచ్చే రోజులలో ప్రతిపక్షాలనుంచి ఎదుర్కొనే సవాళ్ళతోపాటు స్వపక్షంలోనే పెద్ద ఒత్తిళ్లను భరించవలసివుంటుంది. రారాజుగా బ్రతకడానికి అలవాటుపడిన రామారావును ఇప్పుడు సాత్వికగుణం అలవరచుకోవాలని ఆయన 'తమ్ముళ్ళు' కోరుతున్నారు. స్వాభావికమైన మార్పును రామారావు ఈ వయసులో ఎంతవరకు తెచ్చుకోగలరో చూడవలసివుంది. ఈ దశలో ఇటువంటిమార్పు రాజకీయంగా తన మనుగడకు అనివార్యమని ఆయన భావిస్తే, అదికొంతవరకుసాధ్యం కావచ్చు. రామారావు వైఖరి మారకపోతే ప్రతిపక్షాలకంటే ముందుగా స్వపక్షంలోనే ఆయనకు దుర్కొరుకావచ్చు.

పార్టీలో రోజురోజుకూ స్వేచ్ఛకోసం, ప్రజాస్వామ్య విధానాలకోసం వెంపర్లాడే పరిస్థితులు బలం పుంజుకుంటున్నాయి. జానున్న కొద్దిరాజాలు తెలుగుదేశం పార్టీ మనుగడను, రామారావు భవిష్యత్తును నిర్ణయించనున్నాయి.

పార్టీలో ఎంతవరకు ఐక్యత వుంటుందనే అంశంపై ఇదిఆధారపడివుంది. రాష్ట్ర శాసన సభ సమావేశాలుకూడా జరుగుతున్నాయి కాబట్టి పార్టీలో సమైక్యతకు ఈ కొద్దిరోజులు అగ్నిపరీక్ష! కాంగ్రెస్ పార్టీ నుంచి ఒత్తిడి పెరుగుతున్నది రొటీన్ ప్రత్యర్థిని ఎవరు వదలుతారు?

అన్నివైపులనుంచి రామారావును ఉక్కిరి బిక్కిరి చేయడానికి కాంగ్రెసు నాయకులు ప్రయత్నాలు ఉధృతం చేస్తున్నారు. కొన్నినెలల క్రితం ఢిల్లీలో రాజీవ్ గాంధి ఏ స్థితిలో వున్నారో ఇప్పుడు రామారావు ఇక్కడ సరిగ్గా అదే స్థితిలో వున్నారు. తాముకాని, తన కుటుంబ సభ్యులుకాని ఎటువంటి అవినీతి పనులకు పాల్పడలేదని లేక దగ్గరలో కొలిసాలిగా ఒక ప్రధాని పార్లమెంటులో ప్రకటన చేశారు: అదే విధమైన ప్రకటనను కొద్దినెలల వ్యవధిలో ఇక్కడ అసెంబ్లీలో రామారావుకూడా చేయవలసిన పరిస్థితి ఏర్పడం రాజకీయాలలో జరుగు ఎదురయ్యే విచిత్రాలకు నిదర్శనం.

శ్రీనివాసులురెడ్డి తిరుగుబాటును కాంగ్రెసు బాగా ఉపయోగించుకొంటున్నది. తెలుగుదేశంలో మరికొందరిని రాదగ్గరకు తీసుకుపోతే తెలుగుదేశంగా మరొక ప్రాంతీయపార్టీని ఏర్పాటు చేయాలన్నది శ్రీనివాసులురెడ్డి లక్ష్యం కావచ్చు. కాని

—కొరవ 8 వ పేజీలో

శీనయ్య భవిష్యత్ అయోమయమేనా?

మాజీ రెవిన్యూ మంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఉదంతం ఇప్పుడు జిల్లాల్లో చర్చనీయాంశం అయినట్టు కన్పిస్తూంది. ఆయన భవిష్యత్తు గురించి భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తూ మా కార్యాలయానికి అసంఖ్యాకంగా వస్తున్న లేఖల్లో కొన్నిటిని దిగువ ఇస్తున్నాము.

> **పాఠకులు**
> **ఏమంటున్నారు?**

నిర్దిష్టమైన ప్రణాళిక ఏదీ?

కోదూరు పంచాయతీ సభ్యురాలు పద్మాగు క్యామల ఇట్లా అంటున్నారు శీనయ్యగారి ఇప్పుడు బాగా వీస్తూంది అన్నట్టొమ్మ లేదు.... నే గెలవగల శక్తి ...... అయినప్పటికి శీనయ్యకు నిర్దిష్టమైన ప్రణాళిక లేదు. ...... యోమయంలో పడిపోయినట్టున్నారాయన. ఆయన భావి కార్యక్రమం ఏమిటో ఆయనే నిర్ణయించుకోలేకుండా వున్నారు. ఆయనేం చెయ్యాలనుకుంటున్నారు? ఏం చేస్తారు? కాంగ్రెసులో చేరతారా?

—కొరవ 8 వ పేజీలో

ఈ సంవత్సరం సెప్టెంబర్ లో జరిగిన సీనియర్ ఇంటర్ పరీక్షల్లో
100% విజయాన్ని సాధించిన ఏకైక విద్యాసంస్థ

జయ స్టడీ సెంటర్

PHONE 4521

వి. ఆర్. కాలేజి దగ్గర - నెల్లూరు

ఇంటర్ Bi.Pc, M. Pc, English లలో మూడవ బ్యాచ్
16.12.87 నుండి ప్రారంభమైనవి.

—గమనిక—

1) ఆంధ్ర మెట్రిక్ పాలిటెక్నిక్ లో పరీక్షలు వ్రాయుటకు అంగీకృత కేంద్రం మాత్రం వున్నది. ఆ పరీక్షకు ఫీజు చెల్లించు ఆఖరి తేది 25-12-87.

2) ఆంధ్ర మెట్రిక్ గ్రేడ్ సిలబస్ లో సైన్సు & ఆర్ట్సు గ్రూపుల తరగతులు జరుగుచున్నవి.

3) 10 వ తరగతికి అన్ని సబ్జక్టులలో కోచింగ్ ఇవ్వబడుచున్నది.

4) త్వరలో పాలిటెక్నిక్ ఎంట్రెన్సు తరగతులు ప్రారంభించబడును.

అమెరికన్ ...... తెలుగు ఇంగ్లీషు మీడియంలలో విద్యాబోధన జరుగును.

ప్రిన్సిపాల్
శ్రీమతి జె. విజయేశ్వరీరాయ్
B. Sc., B. Ed.

పినాకిని తీరం

శ్రీనివాసులురెడ్డి

ఇంట్యూషన్ థియరీ!

నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిని హైదరాగరన్, న్యూటన్, సర్ సి. వి. రామన్ వంటి వారితో పోల్చాదామా? ఈ అవకాశవాద రాజకీయవాదికి ఆ మహనీయుల సరసన స్థానం కల్పించడమా? పాపం శమించుగాక!

శ్రీనివాసులురెడ్డిగారు బర్త్ ఆఫ్ తర్వాత పెద్ద జ్యోతిష్కుడయ్యాడు. తనది జ్యోతిషం అని ఆయన చెప్పుకోవడంలేదు; దానికి అంతర్వాణి అని నామకరణం చేసి జ్యోతిషం చెప్పేస్తున్నాడు. అంతర్వాణికి ఆయనే సరైన ఇంగ్లీషు పదం చెప్పాడు - ఇంట్యూషన్ (Intution) అని! అందువల్లనే దీన్ని శ్రీనివాసులురెడ్డి "ఇంట్యూషన్ థియరీ" అని నేను అంటున్నాను: శ్రీనివాసులురెడ్డిగారు అట్లా అనలేదుగాని, ఆ భావం స్ఫురించేటట్టు పలుసార్లు వెలిబుస్తున్నారు. రామన్ ఎఫెక్ట్ వలె దీనిని మనం శీనం సిద్ధాంతం అనుకొందాం!

శ్రీనివాసులురెడ్డి మంత్రివర్గంలో నంబర్-టుగా వుండగా రామారావు ప్రభుత్వం శాశ్వతమని ఢంకా బజాయించి చెప్తుండినాడు. ఎప్పుడైతే బర్తరఫ్ అయ్యాడో ఆరోజునుండి మొదలు పెట్టాడు- రామారావు పతనానికి ముహూర్తాలు! అమర్త్య ఫిబ్రవరి 5 లోగా ఆయన పోతాడన్నాడు; తర్వాత ఇంకో తేది చెప్పాడు: ఇప్పుడు ఆ ముహూర్తాన్ని మార్చి 18 కి మారుస్తున్నాడు. ఇవన్నీ తెలిసిచెప్పే మాటలుకావు. ఆధారసహితమైనవి కావని, కేవలం ఆత్మప్రబోధంతో చెప్తున్నానని ఆయన ప్రకటిస్తున్నాడు. ఆత్మప్రబోధమే అయితే దానికి మనం అంత విలువివ్వవలసిన అవసరంలేదు. ఆయనకువుండేది ఒక ఆత్మకాదు; దీనికి సంబంధించి రెండు ఆత్మలున్నాయి. రామారావు ప్రభుత్వం శాశ్వతమని చెప్పిన ఆత్మే. ఇప్పుడు ఆయన పతనానికి ముహూర్తాలు నిర్ణయిస్తున్నది! అందువల్ల ఇది శ్రీనివాసులురెడ్డిగారి ఆత్మప్రబోధంకాదు; దాన్ని ఆయన కోర్కె అనడం సమంజసంగావుంటుంది.

ఆయన ఇంకొకరకంగా చెప్పుకొని వుంటే సముచితంగా వుండివుండేదేమోననిపిస్తుంది. తాను కాలజ్ఞానిననో, తనకు దివ్యదృష్టివున్నదనో, తాను భవిష్యత్తును ముందుగా చూడగలుగుతాననో చెప్పుకొనివుంటే బాగుండేది. నేనీమాటలు శ్రీనివాసులురెడ్డిగారి గతాన్ని దృష్టిలో పెట్టుకొని చెప్తున్నాను. 1967, శ్రీనివాసులురెడ్డిగారు రాజకీయాలలో దిగిన తర్వాత వచ్చిన మొదటి ఎన్నిక. తాను రాజకీయాలకు కొత్తకావడం, అన్నదాటు తమ్ముడు కావడమేకాకుండా, వాతావరణం కాంగ్రెస్ కు అనుకూలంగాలేదని గ్రహించి, తాను సమితి అధ్యక్షతతో సరిపెట్టుకొని, "క్రమశిక్షణగల కాంగ్రెస్ సైనికుడు"గా గూడూరులో సిద్ధయ్యనాయుడుగార్ని బలపరచమని విజ్ఞప్తిచేశాడు: అనాడు ఆయనకు, ఆయన విజ్ఞప్తికి ఏమి విలువ, ఏమి బలము? కాంగ్రెస్ అభ్యర్థి సిద్ధయ్యనాయుడుగారు ఓడిపోయి, స్వతంత్రుడుగా వేమారెడ్డి రామచంద్రారెడ్డి గెలిచాడు.

1972 వచ్చేసరికి తాను గూడూరు

—కొరవ 10 వ పేజీలో

గ్రీటింగ్ కార్డ్సు & స్టేషనరీ

ఉమా పేపర్ మార్టు

16/1151, గాంధినగర్ - నెల్లూరు.1
(నగల మార్కెట్ వీధి)

మా వద్ద అన్నిరకముల పేపరు, ప్రింటింగ్ మెటీరియల్
బైండింగ్ మెటీరియల్, పెండ్లిపత్రికలు లభించును.

జమీన్ రైతు

స్వాగతం!

జిల్లా కాంగ్రెస్ భవన ప్రారంభోత్సవానికి 22 తేది నెల్లూరు విచ్చేస్తున్న ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీకి సింహపురీయులు హార్దికంగా స్వాగతమిస్తున్నారు; సుస్వాగతం పలుకుతున్నారు!

కీర్తిశేషుడు లాల్‌బహదూర్ శాస్త్రి తప్ప భారత ప్రధానులందరికీ స్వాగతమిచ్చే భాగ్యం నెల్లూరుకు కలిగింది. మొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ ఒకసారి; శ్రీమతి ఇందిరాగాంధీ అధికారంలో లేనప్పుడు మూడుసార్లు వచ్చారు; జనతాపార్టీ ప్రధానిగా శ్రీ మొరార్జీదేశాయ్ కూడా వచ్చారు. ప్రధానిగా రాజీవ్ గాంధీ రావడం ఇది రెండవసారి; మొదటిపర్యాయం 1984 లో వచ్చారు.

జవహర్‌లాల్ నెహ్రూ ఎలక్షన్ ప్రచారానికి రాలేదు; అప్పుడు కాంగ్రెస్‌కు ప్రధాని ప్రచార అవసరం కలుగలేదు; 1959 లో తిరుపతికి ప్రత్యేకరైలులోపోతూ దర్గామిట్టలో కొండాయపాళెం గేట్‌వద్ద ప్రస్తుతం మిలిటరీ కాలనీగా పిలువబడే ప్రదేశంలో బ్రహ్మాండమైన సభలో ఉపన్యసించారు. అప్పుడు ముఖ్యమంత్రిగా శ్రీ నీలం సంజీవరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకుడుగా - తిరుపతి దేవస్థానాల కమిటీ అధ్యక్షుడుగా స్వర్గీయ ఏ. సి. సుబ్బారెడ్డి ఆనాడు నెహ్రూజీకి స్వాగతం చెప్పారు. మొరార్జీదేశాయ్, శ్రీమతి ఇందిరాగాంధీ ఉప్పెన బీభత్సాన్ని స్వయంగా చూడడానికివచ్చారు; ఇందిరాగాంధీ రెండుసార్లు కాంగ్రెస్ ప్రచారానికి వచ్చారు. ఇందిరాగాంధీ మూడుసార్లు రావడమే కాదు, జిల్లాలో అంత విస్తృతంగా తిరిగినవారుకూడా మరొకరులేరు. ప్రధాని రాజీవ్‌గాంధీ 1984 లో ఒకసారి వచ్చారు; ఇది రెండవసారి. మొత్తానికి ఇతర జిల్లాలతో పోలిస్తే, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీలు నెల్లూరుకే ఎక్కువగా వచ్చారేమో ననిపిస్తుంది. మంత్రిగా, కాంగ్రెస్ వాదిగా నేదురుమల్లి జనార్దనరెడ్డిగారి కృషే ఇన్నిసార్లు వీరి రాకకు కారణం.

రేపు ప్రధాని, కాంగ్రెస్ అధ్యక్షుడు అయిన రాజీవ్‌గాంధీ రాక, ఆనాటి కార్యక్రమం చరిత్రాత్మకమైనది. నెల్లూరు జిల్లాలో కాంగ్రెస్ వున్నంతవరకు జ్ఞాపకం వుండేది. నెల్లూరు జిల్లా కాంగ్రెస్ భవనంఅనేది యాభైఏళ్ళనాటికల; అదికల్లకాకుండా పూచి ఫలించిన శుభతరుణం ఇది. కల ఫలించడమేకాదు, గొప్పగా రూపుదిద్దుకోవడం విశేషం. ఒక జిల్లా కాంగ్రెస్ సంఘానికి ఇంతటి భారి రమ్య హర్మ్యం రాష్ట్రంలో మరేజిల్లాలోనూ లేదు; ఆ అదృష్టం నెల్లూరుకే లభించడం నెల్లూరుజిల్లాలోని కాంగ్రెస్‌వాదులందరికి గర్వకారణం. అంతేకాదు; ఒక జిల్లా కాంగ్రెస్ భవన ప్రారంభోత్సవానికి ప్రత్యేకంగా ప్రధాని అంతటివాడు విచ్చేయడం అపూర్వం. ఈ అపూర్వావకాశం కల్గినందుకు నెల్లూరీయులు ఆనందపరవశులైపోతున్నారు; గొప్పగావున్న ఆ భవనం ప్రధాని చేతులమీదుగా ప్రారంభోత్సవం జరుపుకోవడంద్వారా మరింత గొప్పదైపోతున్నది.

కాంగ్రెస్ స్వర్ణోత్సవదినంనాడు శంకుస్థాపన జరిగిన ఈ భవనం శతజయంతి భవనంగావెలసి, ప్రధాని ఇందిరాగాంధీ ఆత్మత్యాగంతో ఆ నేత స్మృత్యంకమై "కాంగ్రెస్ శతజయంతి ఇందిరాభవన్" గా దివ్యంగా దేదీప్యంగా నేత్రపర్వం చేస్తున్నది. అధికారంలేనిరోజుల్లో ఇంతటి మహత్తరకార్యాన్ని సాధించిన శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి దీక్షాదక్షతలను ఈ సందర్భంలో ప్రశంసించకుండా వుండలేము. అట్లనే మునిసిపల్ ఛైర్మన్‌గా, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడుగా స్థలాన్ని ఇప్పడమేకాక, నెరవేరకపోయినా భవన నిర్మాణానికి ప్రయత్నించిన స్వర్గీయ ఏ. సి. సుబ్బారెడ్డిగారు; యాభైఏళ్ళనాడు పునాదిరాయి పడింది మొదలు కాంగ్రెస్ భవనాన్ని కళ్ళారాచూచి తరించాలని కలలుగని ఆ భాగ్యాన్ని నోచుకోకుండా కీర్తిశేషులైన అసంఖ్యాక కాంగ్రెస్‌వాదులు ఈసందర్భంలో సంస్మరణీయులు. ఈ భవన నిర్మాణానికి ఉదారంగా విరాళాలిచ్చి సహాయపడిన దాతలు, అన్నివిధాలుగా సహాయ సహకారాలందించిన కాంగ్రెస్‌వాదులు, ప్రోత్సహించిన పెద్దలు అభినందనీయులు.

ఈ కాంగ్రెస్ భవనము, ప్రధాని రాజీవ్ రాక కాంగ్రెస్ వాదులలో నూతనోత్తేజాన్ని, ఉత్సాహాన్ని, ఐక్యతాభావాన్ని కల్గించి కార్యోన్ముఖులను గావించగలదని ఆశిస్తాము. కాంగ్రెస్ భవన ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న రాజీవ్‌కు మరొకసారి స్వాగతం చెప్తున్నాము!

జమీన్ రైతు

17.12.1937

నెల్లూరు ముచ్చట్లు

(విమర్శకుడు)

పాపం! గోయిందయ్య

ఈ పుష్పం మంచిదే; పరిమళం గల్గదే. కాని వరాయి వనరాలు ఆ పుష్పాది కాస్త నద్దుకొని, ఆ మధువు కాస్త ఒలకబోసుకొని, ఆ తావి కాస్త తెరగొట్టి ఆ రంగు కాస్త నలిపి, నానావంకాలుంజేసి ఆ పుష్పజాతికే కలంకపు తెచ్చినవి. పాపం! ఆ పుష్పరాజు మాత్రం ఏంజేస్తాడు?

"ప్రారబ్ద భుంజీతవసుధ్యం" అని జనవరి 3, 4 తేదుల్లో బుద్ధిపూర్వకంగా రాజీనామాపెట్టి స్వగృహం చేరబోతున్నారు. ఈతెడ్డపేరుతెచ్చిన వారగాను బంగళామగూడ విక్రయించేసినాడని వార్త. మరిన్నీ - రాజీనామా విజ్ఞన కార్యక్రమ కాంగ్రెసు మాత పాదాక్రాంతులై "నివేకప్య అతఃపరంబెరగ మన్నింపందగున్ రెడ్డినీ" అని ప్రతిష్టాతనిగూడా రూము.

o o o

జూబిలీ హాస్పిటల్

కమిషనరుగారూ! నర్సులు రక్కగా ఉకరగి రతంలేదు రోగులు

50 ఏళ్ల క్రితం ఈ వారం

అడిగితే కోపగించుకుంటారట. డాక్టరమ్మ చెప్పినా పనులు చేయడంలేదని రోగులమాట. యీ రహస్యమేమిటో కొంచెం కనుక్కుంటారా?

భూమి శిస్తుల తగ్గింపు

మదరాసు ప్రభుత్వమువారు భూమిశిస్తును 76 లక్షల వరకు తగ్గింప నిశ్చయించిరి. అట్టి విధముగా తగ్గించవలెనవి దాలాకాలముగా ఆలోచించుచుండిరి. వేరు రాబడిగురించి ప్రభుత్వ ప్రకటన వెలువడెను.

1914 సంII తరువాతరం వేయబడిన సెటిల్మెంటువలన హెచ్చింపబడ్డ శిస్తులు రద్దు చేయబడును. అంతకు పూర్వము పల్లపుభూములమీద హెచ్చింపబడ్డ రూకకి రూపాయికి 0-2-0 తగ్గించబడును. మెట్ట భూములమీది సీలింగు రు. 6-4-0 నుండి 5-12-0 తగ్గించిరి.

పూడిపర్తి కూలీలపై కేసు కొట్టివేశారు.

నెల్లూరు తాలూకా పూడిపర్తి కూలీలను, రైతులను 1935 నుండి సమ్మెకట్టినట్లు మనస్పర్థలుండెను. వీరి తరాలు గ్రామాలనుండి వెళ్ళ కూలీలను రానీయకుండా చేయుచున్నారనే కారణములను ఆరోపించి పోలీసువారు 107 క్రింద సెక్యూరిటీ కేసుకూలీలపై పెట్టిరి. 12-12-37 తేదీన నెల్లూరు డిప్టీ మేజస్ట్రేటువారు ముద్దాయిలపై కేసు కొట్టివేసిరి.

వ్యవసాయశాఖ ఏమిచేస్తున్నది?

ముత్తుకూరు మండలంలో పిడతాపోలూరు మజరా జంగాల కండ్రిగ నేతివారి కండ్రిగ, వడ్డిపాళెంలో నివశించే మేము చాలా బీదరైతులము గత ఏడాది అనావృష్టివల్ల మా పొలాలు బీడుపడిపోయాయి. ఈసారి వర్షాలు పడుతున్నాయని మొలగొలుకులు పెట్టుకుంటే నవంబర్ తుఫానువల్ల పైర్లు నాశనం అయినాయి. మిగులూ తగులూ వుంటే కొత్తరకం తెగుళ్ళతో పైర్లు చెడిపోతున్నాయి. ఏ మందులు చల్లాలో మాకు తెలియడంలేదు, వ్యవసాయశాఖవారెవరూ మా పొలాలవైపు కన్నెత్తి చూడలేదు. తక్షణం ఎంక్వయిరీ వేసి, మందులు కొట్టకపోతే మాకుమిగిలేది సర్వనాశనమే!

ద్వారానాదుల వెంకయ్య
తెర్రెటి శీనయ్య, కరేటి శేషయ్య
మరికొందరు పేదరైతులు

ఎన్నికలంటే పిల్లాటలా?

తెలుగుదేశం పరిపాలన వచ్చి ఐదు సంవత్సరాలుకూడా కాకుండానే మూడవసారి ఎన్నికలు జరిపే సూచనలు కనిపిస్తున్నాయి. రాజకీయ పరిజ్ఞానంగల విజ్ఞులెవరైనా ఐదేండ్ల సుస్థిరపాలన కోరుకుంటారు. కానీ మన సి.ఎం. మనుషులు మాత్రం మూడు గంటల కొకసారి బట్ట మార్చినట్లు, ఇది నెలకొకసారి మేకప్ మార్చినట్లు ప్రభుత్వాలనుకూడా రద్దు చేస్తున్నారు. ఆనాడు నాదెండ్ల కారకుడని, ఈనాడు శీనయ్య కారకుడని సాకుపెట్టి మధ్యంతర ఎన్నికలు తేవాలనుకుంటే ప్రజలే తగిన బుద్ధి చెప్తారు. ఇట్లా ఎన్నికైన ఐదేండ్లలోగా మధ్యంతర ఎన్నికలు జరక్కుండా ఏదైనా చట్టం చేస్తే మేలుకదా!

- ఈపూరు వెంకురెడ్డి
గుర్రాలవారిపాలెం

రైలు ప్రయాణమా? నరకయాత్రా?

నెల్లూరు నుండి హైద్రాబాద్ పోయే రైలుబండ్లకు రిజర్వేషన్ కంపార్ట్‌మెంట్ ఎక్కడో తెలుసుకోవాలంటే తలప్రాణం తోకకు వస్తుంది. స్టేషన్ మాస్టర్ను అడిగితే ఒకచోటు, పోర్టర్లను అడిగితే ఇంకొకచోటు అన్నట్లు చెప్తారు. తీరా బండికదిలే వేళకు జనరల్ కంపార్ట్‌మెంట్‌లో ఎక్కి బిట్రగుంటలో సర్దుకుందాం అనుకుంటే, బిట్రగుంట చేరేసరికి ఈ రిజర్వేషన్ కాన్సిల్ అయిపోయింది పొమ్మంటారు. అయ్యా! ఇదీ పరిస్థితి. ఆ రిజర్వేషన్ కంపార్ట్‌మెంటు ఎక్కడ వుంటుందో స్టేషన్‌లోనే ఒక బోర్డు పెడితే మేలు.

నెల్లూరు -ఒక ప్రయాణీకుడు

జనవాణి

'శీనయ్యసేన' ఏంది?

"శీనయ్యసేన" అంటూ ఇటీవల పత్రికలలో హోరెత్తించేస్తున్నారు. అసలు శీనయ్యసేన అంటే ఏమిటి? ఇదొక రాజకీయ పార్టీవంటిదా? లేక శీనయ్య ...

—తరువాత 7 వ పేజీలో

సేల్స్ గరల్స్ కావలెను

చిట్ చాట్ కేక్స్ షాపులలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన సేల్స్ గరల్స్ కావలెను. ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించండి.

చిట్ చాట్ కేక్స్ షో రూమ్
(పాత ఎన్.సి.సి. ఆఫీసు ప్రక్కన)
ట్రంకురోడ్డు, నెల్లూరు-3.

Tru-Life Vision



only with
OPTONICA
COLOUR TELEVISION
AUTHORISED DEALERS
REDDY & REDDY
TRUNK ROAD, NELLORE. Phones: Off. 3666

తెలుగుకావ్యానికి పరిమళం తెచ్చిన సుమం-అవతారిక!

డాక్టర్ ఉడాలి నరసింహశాస్త్రి

తెలుగు కావ్యములలో అవతారికలు ప్రత్యేకతను సంతరించుకొన్నవి. అవతారికయనగా కావ్య పూర్వరంగము. అవతారికకు మంగళశ్లోకము, దేవతాస్తుతి, సుకవిస్తుతి, కుకవినింద, కృతిపతి, కృతికర్తృ ప్రశంసలు ప్రత్యేకముగా ముఖ్యమగునవి అంగములు. ప్రాచీన సంస్కృత కావ్యాలు అనేకము ప్రత్యేకముగా సమగ్రముగా నున్నవిగాని తెలుగులో వలె అవతారికారచన కావరాదు. ప్రాచీన సంస్కృత కావ్యాలలో లేని అవతారిక రచించిన పూర్వకవితామార్గము బ. అట్టియ మిలిచిన ప్రభువులను కాలమానము వంటి ముఖ్యవిషయములను వివరించుట అవతారిక.

సూత్రధారుడు నాటకములో నాటక రచయితనుగూర్చి పరిపక్తునకు తెలియునట్లు కవి తన రచనా విధానమున ఉపకరించిన పరిస్థితులను గూర్చి చెప్పుట అవతారిక.

ఆప్టే తన నిఘంటువులో అవతారిక నిట్లు నిర్వచించెను. "A short prayer at the begining of a work which it is supposed causes the divinity so addressed to descend from heaven" అనగా గ్రంథమున వున్న దేవతను భూమికి అవతరింపచేయుటకు కృత్యారంభమున స్తుతిపూర్వక మంగళాచరణ అవతారిక యని భావము. నన్నయలో అంకురించిన అవతారిక సకలావయవములతో పరిపూర్ణమై నన్నెచోడుని కుమారసంభవమున అవతరించినది. నన్నయ భాషా సాహిత్యమున అంద్రసాహిత్య నిర్మాతలెంతయో తోడ్పడినది. చాళుక్య రాజుల రాజకీయ సంబంధము సాహితీ సంబంధమునకు దోహదమైనది. నన్నెచోడుని కవిరాజ మార్గమునే గ్రంథము అవతారికావిభాగముతో యేర్పడినది. దీని ననుసరించియే తెనుగున అవతారికరచన యేర్పడినది. అవతారయతి అవతారిక అభివ్యక్తి కర్తకు దిగునట్లు చేయునది. కావ్యోత్పత్తికి తోడ్పడినవానిని, కావ్యరచన నిర్విఘ్నముగా కొనసాగుటకు చేయు దేవతాప్రార్థన, కవి యొక్క, కృతిపతి యొక్కయు సంగ్రహచరిత్ర, ఆ వనమున కన్నడకవులలో కానరాని పద్ధతిని అనుకరించి నన్నెచోడుడు తన కుమార సంభవమున చెప్పినాడు మన ప్రాచీన తెనుగు ప్రబంధములలో అవతారిక లేని గ్రంథములేదు

శ్రీకారముతో కావ్యారంభముచేయుట సంప్రదాయము "వేదములకు ఓంకార మాదిమైనట్లు కృతులకెల్ల శ్రీకారమాది" అను అప్పకవి మతానుసారము కావ్యాదిలో శ్రీకారము తప్పనిసరియైనది "క్షేమం సర్వగురోర్దత్తే మగణో భూమి దైవతః" అను చమత్కార చంద్రిక శ్లోకమునుబట్టి శ్రీకారమును మ గణముతో ఆరంభించుట జేయుకరము. శ్రీకారములో "మ-భ-స-త" అనే గణములు శుభావహములు. శ్రీకారము మానవాంకితమయిన కావ్యములలో అనేకముగ దైవాంకిత కావ్యాలలో పముఖ్యముగా చేయబడుచున్నది శ్రీకారము సంస్కృత శ్లోకములోగాని, తెనుగు పద్యములో చేయుటగాని కలదు. నన్నయ్య "శ్రీ వాణీ గిరిజాశ్చిరాయ" అని ప్రారంభించెను. ఈ సంప్రదాయమును, తిక్కన, విన్నకోట పెద్దన, పింగన, మల్లనాదులను సరించిరి. శ్రీకారములో మూర్ధన్యారంభనారవ చేయుట ధూర్జటి, సూరనాదుల రచనలలో చూడవచ్చును కృత్యారంభములో దేవతాస్తుతి, గురు పితృ ప్రశంసగలదు దేవతారాధనకావ్యనిర్విఘ్న పరిసమాప్తికి, కృతిపతికి సకలైశ్వర్యముల ప్రసాదించమని కోరుటకు నియతము. ఇంతియట్టి అన్య, బహుదేవతాస్తుతి కలదు. కథా సందర్భమున కనుకూలముగ దేవతలను స్తుతించుటయు గలదు. నన్నెచోడుడు తన కుమార సంభవమునకు శివపురాణ కథకు అనుగుణ్యముగ శివస్తోత్రముచేసినాడు. ఇందు క్షేత్ర దైవములగూర్చి ప్రశంసించుటయు గలదు శ్రీనాథుడు భీమేశ్వర పురాణ కథానాయకుడైన భీమయను స్తుతించినాడు. విద్యను ప్రసాదించిన గురువును ఎఱ్ఱన తన అవతారికలో స్మరించినాడు. విద్య నిచ్చిన తండ్రిని సూరన స్తుతించినాడు. కాకమాని మూర్తికవి పితృపితామహులం స్మరించినాడు. అవతారికలో సుకవిస్తుతి విద్యజ్జన ప్రశంస అపూర్వ కావ్యరసాస్వాదనకు సంస్కృతాంధ్ర కవుల కవితా విశేషములు నెరుంగుటకు తోడ్పడును. నన్నయ శ్రీనాథుల సంస్కృతాంధ్ర కవులను కాకమానిమూర్తి కవి కల్పవృక్షముగ వాల్మీకి వ్యాసుల కైవారిణి కాళిదాసాదులను స్తుతించెను. విద్యజ్జన ప్రశంసవల్ల ఆనాటి పండిత పరిషత్తుల సూక్ష్మ గ్రంథముల గుణాగుణముల నిర్ణయించు సంప్రదాయము కలదు. కుకవినింద అవతారికలో సుకవుల అధిక్యతను తెల్పును. తమ కాలములో జన ప్రచారములో లేని ప్రాతపద మాటలను వాడుటనుబట్టి, అవి జనసామాన్యమునకు బోధపడుటకు వీరు కుకవి నిందలకు పాల్పడియుందురు. కావ్యము అనాదరణ పాత్రము కాకుండుటకు ఈ నింద స్పష్టము అవతారికలో కావ్యోత్పత్తికి కారణమైన పరిస్థితులను వివరింతురు. కావ్యోత్పత్తికి ప్రభువుల ప్రోత్సాహము, దైవప్రేరణ, పితృ పితామహుల కోరిక కారణములుగను వర్ణాశ్రమోద్ధరణము, వైదిక మతోద్ధరణ మరొక కారణము. ఈ కారణముగా నన్నయను రాజరాజ భారత రచనకు ప్రోత్సహించెను.

—కొరకు 11వ పేజీలో

Buy Now - Save Rs. 400/-

OLD PRICE	REDUCED PRICE
6975/-	*6575/-*



AUTHORISED DEALER

BABU ELECTRONICS

KAPU STREET NELLORE PHONE 4212 5078

నెల్లూరు స్టేషన్ రైళ్ల రాకపోకలు

నెల్లూరు స్టేషన్‌లో రైళ్ల రాకపోకల వివరాలను దిగువ ఇస్తున్నాము. ఇవి అక్టోబరు 1 తేదీనుండి అమలులో వున్నవి.

బండిపేరు	ఉత్తరం పోయేవి	దక్షిణం పోయేవి
హౌరామెయిల్	1.04	1-10
మంగళ ఎక్స్‌ప్రెస్	2.31	21-44
గోరఖ్-త్రివేండ్రమ్	(బుధ. శుక్ర)	(శుక్ర, ఆది)
గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్	2.31 (శనివారం)	21-35 (మంగళవారం)
తిరుపతి-కాకినాడ (పాసింజర్)	3.29	0.10
మద్రాసు-విజయవాడ (పాసింజరు)	6.33	21.25
కొచ్చిన్-హైదరాబాదు ఎక్స్‌ప్రెస్	7.33 (గురువారం)	4.22 మంగళవారం)
కృష్ణా ఎక్స్‌ప్రెస్	8.13	18.05
కర్నాటక ఎక్స్‌ప్రెస్	9.20 (మంగళ, శుక్ర, శని, ఆదివారం)	6.53 మంగళ, గురు, శుక్ర, శనివారం)
నవజీవన ఎక్స్‌ప్రెస్	12.38 (సోమ, బుధ, గురు, శని)	14.16 (ఆది, మంగళ, బుధ, శుక్రవారం)
మద్రాసు-హౌరా జనత	12.59 (సోమ, గురు, శని)	12.52 (సోమ, బుధ శుక్ర)
తిరుపతి-పూరిఎక్స్‌ప్రెస్	12.59	12.52
జమ్మూతావి ఎక్స్‌ప్రెస్	18.03 (మంగళ, శని, ఆది)	15.50 (సోమ, శుక్ర, శని)
హైదరాబాదు ఎక్స్‌ప్రెస్	18.38	3.00
తిరుపతి-ఒంగోలు పాసింజరు	18.53	7.45
జి టి ఎక్స్‌ప్రెస్	19.53	3.45
దాక్సినార్ ఎక్స్‌ప్రెస్	22.11 (సోమ, మంగళ గురు శుక్ర, ఆదివారం)	5.46 (మంగళ,బుధ గురు శని, ఆదివారం)
తిరుమల ఎక్స్‌ప్రెస్	22.44	3.20
సర్కార్ ఎక్స్‌ప్రెస్	23.08	2.24
హౌరా ఎక్స్‌ప్రెస్	23.28	5.15

నెల్లూరు మునిసిపాలిటీ- ఒక సోదరి ఆవేదన

కె. హేమలత అనే సోదరి "మునిసిపల్ పారిశుధ్యశాఖను అభినందించాలి" అంటూ మునిసిపాలిటీ దుగ్గశాలన్నిటిని ఏకరువు పెట్టింది. అసలు ప్రాసింది అహో అయినో తెలియకనుకోండి; హేమలత గారికి మునిసిపల్ పరిపాలనపట్ల సరైన అవగాహన వున్నట్టులేదు మునిసిపాలిటీలోని తోపాలన్నిటిని అమె ఆరోగ్యశాఖకే అంటగడుతున్నది.

ఈ హేమలతమ్మగారు నీళ్ళలో పాలు కలిపి అమ్మేవారిమీద సామభూతి చూపుతుంది; తెల్లవారేసరికి బస్తా గదిళ్ళలో కాచుకొనివుండి పాలవాళ్ళవద్ద ఎంతా గుంతే ఆరోగ్యశాఖను విమర్శిస్తుంది పాలలో నీళ్ళు కాకుండా నీళ్ళలో పాలుగలిపి పోరల నోరుకొట్టేవారు; వాయుగుమాసయం కోసం గడ్డిని కల్తీ అనికట్టలేని

నెల్లూరు సంగతులు

ఆరోగ్యసిబ్బంది- అరువు రూ ప్రజా ద్రోహులే; నేరస్థులే! నీళ్ళలో పాలుపోసి అమ్మేవాళ్ళు కొట్టకోనమని అమె ఆరోపిస్తున్నట్లుంది అమ్మా! ఈపాలవ్యాపా

—కొరకు 8వ పేజీలో

రుద్రభూమిరాజు పేరిట రుద్రవరం

ఊరు-పేరు

నావింటవర్తి కృష్ణారావు

'.. ద్రవరము' గూతూరు తాలూకాలో వుంది. ఈశ్వరుడు రౌద్రరూపంలో రుద్రుడుగా వ్యవహరింపబడుతారు. రుద్రునిపేరిట, రుద్రవరము ఏర్పడి వుండవచ్చు

(పూర్వగాథలహరి గాథ) బ్రహ్మ సృష్టిని కావించబోయి అకర్త తెలుసుకొనలేకపోయాడు. ఆతనికి కోపమొస్తుంది ఆ కోపం వలన బ్రహ్మ కనుబొమల నుండి రుద్రుడు పుట్టెను. బ్రహ్మదేవుని ఈ తుర్రైన కతించెప్పి రుద్రునికిచ్చి, అమెవలన సృష్టిని చేయమంటాడు

తనమునేయక స్పష్టింపు శక్తిక గదని రుద్రుడు తపస్సుకుపోతాడు బ్రహ్మ వారిని తన శరీరంలో దాచుకుంటాడు

అంతలో బ్రహ్మ మానసపుత్రుల దయని యితర పుత్రికలను వివాహమాడమని సంతానం పొందుతారు దయాను శరీ

—కొరకు 11వ పేజీలో

ఎవరూ చేయలేని పని చేసి చూపించాడు- కాంగ్రెస్ భవనానికి శాపవిముక్తి కల్గించాడు!

జిల్లా కాంగ్రెస్ భవన నిర్మాణ ప్రయత్నానికి స్వర్ణోత్సవం! నిర్మిత మైన కాంగ్రెస్ భవన ప్రారంభోత్సవ సమయమూ ఇదే! అంటే కాంగ్రెస్ పార్టీ భవన నిర్మాణం ఒక స్వంతంగా ఏర్పాటు చేసుకోవడానికి సరిగ్గా అర్థశతాబ్ది పట్టిం దన్నమాట. ఈ మధ్యకాలంలో ఆ మహా వృక్షం నీడన ఎన్ని రాజకీయ కుటుం బాలు సేదదీరాయో, ఎందరెందరు నాయ కులు గద్దెలెక్కి రాజ్యాలేలారో లెక్కలేదు. వారెవరికీ పట్టనిదాని, వారెవరూ పూను కుని కూడా పూర్తిచేయలేని కార్యాన్ని శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి తన యావ చ్ఛక్తిని వినియోగించి నెరవేర్చారు. యాభయ్యేళ్ళ సుదీర్ఘ నిర్లక్ష్యపు నెరలో, శిథిల ప్రాంగణంలో, అవమానపూరిత ఆకృతితో, దిగులుగా, దీనంగా, దయనీ యంగా వుండిపోయిన జిల్లా కాంగ్రెస్ స్థలానికి శాపవిముక్తి కల్గించారు. జిల్లా కాంగ్రెస్‌పార్టీ వున్నన్నినాళ్ళు జనార్దన రెడ్డి పేరు శాశ్వతంగా నిల్చిపోతుంది. ఆయన రాజకీయ జీవితానికి సార్థకత చేకూర్చుతుంది!

జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఒక స్వంత భవనం నిర్మించాలన్న సంకల్పం 1930 దశాబ్దంలో చేకల్గింది. అప్పట్లోనే కుంపటి

> కాంగ్రెస్ చరిత్రలో జనార్దనరెడ్డి పేరు
> చిరస్థాయిగా నిల్చిపోతుంది!

సూర్యభగవాన్ గుడి అన్నే ఉద్యోతులకు సంబం ధించిన స్థలం బేరంచేయడం కూడా జరి గింది. అప్పుడు పొగతోట అని పిలు స్తున్న ఆనాటి గాంధీ చౌకలో వుండేది ఈ స్థలం.

1935 లో కాంగ్రెస్‌పార్టీ స్వర్ణోత్సవ సమయంలో ఈ ప్రతిపాదన మళ్ళీ పరిశీలనలోకి వచ్చింది. అంతకు క్రితం బేరంచేసిన స్థలాన్నే, అప్పుడు 1526 రూపాయలకు కొనుగోలు చేశారు. డిసెం బరు 28 తేది శ్రీ అనంతశయనం అయ్యంగార్ రావు భవనానికి శంకుస్థాపన చేశారు.

పునాదిరాయితోనే ఆ ప్రతిపాదన సమాధైపోయింది. తిరిగి 1937 లో స్థలంకోసం కుదుర్చుకున్న మొత్తంలో 771 రూపాయలు మాత్రం చెల్లించింది ఆనాటి జి. కాం. కమిటీ! 1937 ఆక్టో బరు ప్రాంతంలో 1096 రూపాయల వరకు చెల్లించినట్లు 'మ బోధిని' పత్రి కలో ఒకవార్త వుంది. తరువాత ఏమయ్యి ఎప్పుడుకట్టారో తెలుసుకోవడానికి ఆధా రాలుదొరకడంలేదు. అయితే 1937లోనే ఆ స్థలం కాంగ్రెస్ పరమైందనుకోవచ్చు.

స్థలానికి దయ్యాలెట్టడానికే స్తోమతలేని కమిటీ భవనం కట్టాలనే ఆలోచనకైనా దాని ఊసు ఎత్తు కున్నవారు లేరు. 1950 లో స్వర్గీయ ఎ. సి. సుబ్బారెడ్డి మునిసిపల్ ఛైర్మన్‌గా, జి. కాం. అధ్య క్షుడుగావున్నప్పుడు మరోసారి పరిశీలన లోకి వచ్చింది. కొలత కొన్నస్థలం సరి పోదని భావించడంవల్ల ఎ. సి. సుబ్బా రెడ్డిగారు 37 సెంట్ల మునిసిపల్‌భూమిని ఇవ్వడానికి ముందుకొచ్చారు. అప్పు డున్న స్థలం అదే! ఇది చేతికిరాగానే పాత పొగతోటస్థలం అమ్మకానికిపెట్టారు. 28 వేలకు అమ్ముడు పోయిందది. జి కాం లో వున్న మిగులు, విరాళాలు ప్రోగుచేసి లక్ష 10 వేలరూపాయల నిధి సమకూర్చారు. భవన నిర్మాణం మొదలు పెట్టారు, గోడలు పైకిలేచి కప్పు వేయ బోయేసమయానికి పునాదుల్లో పగుళ్ళు



కనిపించాయి. అక్కడి నేల తీరే దీనికి కారణమంటారు. ఆరోజుల్లో ఈసమస్యను పరిష్కరించగల ఇంజనీరింగు నిపుణులు దొరకలేదో, లేక అంతటి సంకల్పబలం కల్గిన నాయకులే కరువైనారోకాని నిర్మాణం నిల్చిపోయింది.

అప్పటినుంచి ముప్పయ్యేళ్ళపాటు

—తరువాయి 7 వ పేజీలో

కమీషనరు బదలీతో కావలి ఛైర్మెన్‌కు పరాభవం!

కావలి మునిసిపల్ ఛైర్మన్ డాక్టర్ ప్రభాకరనాయుడు కష్టాలో వచ్చాడు అదీ కమీషనరు బదలీతో!

కావలి కమీషనరు శ్రీ లక్ష్మీనారా యణరెడ్డి, ఛైర్మన్ అభిమాన పాత్రుడు. వచ్చి ఏకాదిరాలకున్నా అందరి మంచి చూరగొన్నవాడు. అయితే ఛైర్మన్ పొడ గిట్టని తెలుగుదేశం కౌన్సిలర్లకు ఆయన్ని చూస్తే వంటికి కారం రాసుకున్నట్టుండే దట. వారంతా కట్టగట్టుకుని, పట్టుబట్టి ఆయన్ని కర్నూలుకు బదలీ చేయిం చారు. కర్నూలులో ఫాక్టరీయేషన్ ఆఫీ సర్ శ్రీ ఎన్. రామమోహనరావు కమీ షనర్‌గా ఇక్కడికి వచ్చారు.

తనకు తెలియకుండా తన కమీష నర్‌ను బదలీ చేయడమేమిటని ప్రభాకర నాయుడు మునిసిపల్ మంత్రిని కావలి లోనే నిలదీశాడట. మరికొందరు కౌన్సి లర్లుకూడా కమీషనర్ చేస్తున్న మంచి పనులు వివరించి, బదలీ చేస్తే జరిగే నష్టాన్ని విన్నవించడంతో, మోహన్‌రెడ్డి అక్కడికక్కడే బదలీ ఉత్తర్వులు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. రామమోహన

> జిల్లా వార్తలు

రావును ఎమ్మిగనూరుకు బదలీచేసినట్లు చెప్పి, విలేఖరుల సమావేశంలోనే రామ మోహనరావును పిల్చి, 28 తేది హైదరా బాదులో ఆర్డరు తీసుకోమని చెప్పారట. మంత్రి తనమాట విన్నందుకు ఛైర్మన్ సంతోషించారు

ఇది తెలియగానే ఛైర్మన్ ప్రత్యర్థి కౌన్సిలర్లు గండిపేటకు పరుగెత్తారు. లక్ష్మీనారాయణరెడ్డి శ్రీనివాసులురెడ్డికి సన్నిహితుడని, గూడూరీయుడని, ఆయన కావలిలోనే వుంటే ఛైర్మన్‌కూడా శ్రీనయ్య సేనకు తరలిపోతాడని చాడీలు చెప్పా రట. చంద్రబాబు ఈ చెప్పుడు మాటలు నిజమోకాదో నిర్ధారించకుండానే, మంత్రి మోహన్‌రెడ్డికి ఫోన్‌చేసి, కమీషనరును తక్షణం బదలీ చేయమని ఆదేశించాడట. బాబంతటివాడు చెప్తే ఆయన చేయ గల్గిందేముంది?

ఇప్పుడీ బదలీ ప్రభాకరనాయుడి గారికి ప్రతిష్టా సమస్యగా పరిణమిం చింది. తనకు పరాభవం జరిగిందని ఉడికిపోతున్నాడాయన! ప్రత్యర్థి కౌన్సి లర్లు చంకలు కట్టుకోవడం ఆయన కు మరీ పుండుమీద కారం చల్లినట్లువుంది. చంద్రబాబుతో సాన్నిహిత్యంకూడా ఆయనకీ సమయంలో ఉపయోగకరంగా లేదు, పాపం!

విద్యానగర్ ఎన్. ఎస్. ఎస్.

విద్యానగర్ నేదురుమల్లి బాలకృష్ణా రెడ్డి సైన్సు అండ్ ఆర్ట్సు కాలేజి జాతీయ సేవాపథకం విద్యార్థులు వనమహోత్సవ పరిసరాల పరిశుభ్రత, మొక్కల పెంపకం నెలగా పాటించారు. ప్రిన్సిపాల్ శ్రీ డి. బాలకృష్ణారెడ్డి అధ్యక్షతలో ఎన్. ఎస్ ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్లు శ్రీ జి. విల్సన్ జయకుమార్, శ్రీ ఎస్ కె. మొహిద్దీన్ పర్యవేక్షణలో 40 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కళా శాల, గురుకులం, కాలేజి హాస్టళ్ళ పరి సరాలలో మొక్కలు నాటారు.

రివ్వల కాల్వ పూడిక తీయరా?

కనుపర్తిపాడు లోని పడ్యేపల్లి గ్రామ వెంబడివున్న రివ్వలకాల్వ డ్రైను లో

—తరువాయి 7వ పేజీలో

DOUBLE COLA

డబుల్ కోలా

డీలర్‌షిప్పుల కొరకు ప్రకటన

అమెరికా వారి సౌజన్యంతో నూతన సంవత్సరంలో సంక్రాంతి కానుకగా విడుదలౌతున్న కూల్‌డ్రింక్స్

Double Cola®

డబుల్‌కోలా (U.S.A.) వారి ఉత్పాదనలు

DOUBLE COLA (డబుల్ కోలా)
SKI-LEMONE (స్కై-లెమన్)
SKI-ORANJOY (స్కై ఆరంజి)
SKI-HEMAN SODA (స్కై హీమాన్ సోడా)

డబుల్‌కోలావారి కూల్‌డ్రింక్స్‌కు ఈ క్రింద కనుపరచిన చోట్ల ఏరియా డీలర్లుగా నియమించుటకు ధరావత్తు చెల్లించగలిగిన వారి వద్దనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

1) గూడూరు టౌను 2) కావలి టౌను 3) నాయుడుపేట
4) సూళ్ళూరుపేట 5) వెంకటగిరి 6) తడ
7) పొదలకూరు 8) బుచ్చిరెడ్డిపాలెం 9) ఆత్మకూరు
10) ఉదయగిరి 11) అల్లూరు 12) రాపూరు 13) కోట

వివరములకు సంప్రదించండి:

నెల్లూరుజిల్లా పంపిణీదారు

M/s. పెన్నార్ మార్కెటింగ్ (ప్రై) లి.

15/253 బృందావనం, నెల్లూరు-1 ఫోన్: 6081

క్రిస్టమస్, సంక్రాంతి పండుగల సందర్భముగా లేటెస్టు చీరలు డ్రస్ మెటీరియల్స్ వచ్చివున్నవి

ప్రథమ బహుమతి ఆల్విన్ ఫ్రిజ్ 165 L

ద్వితీయ బహుమతి క్రౌన్ TV (B&W)

తృతీయ బహుమతి సుమీత్ మిక్సీ

రూ. 100/-లకు వస్తువులు కొనండి ఉచిత బహుమతులు పొందండి! డ్రా తేది 31-1-88

Garden VIMAL ఆథరైజ్‌డ్ షోరూం

రూప్‌సాగర్ (లేడీస్ టెక్స్‌టోరియం)

కాపువీధి • నెల్లూరు-1. ఫోన్: 5085

నెల్లూరు వార్తల్లు
విలేఖకుడు

రాజీవ్‌కు అఖండంగా స్వాగతమిద్దాం!

ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ 22 తేది మధ్యాహ్నం 3 గంటలకు మద్రాసునుండి హెలికాప్టర్‌లో నెల్లూరు వస్తున్నారు. వారితోటే అఖిల భారత కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ మూపనార్; పిసిసి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ చంద్ర శేఖర్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఇంకా అనేక మంది రాష్ట్ర నాయకులు వస్తారు.

మొదట విజయమహల్ గేటు వద్ద నిర్మాణమైన కాంగ్రెస్ భవనానికి ప్రారంభోత్సవం జరుపుతారు; అక్కడే ప్రతిష్ఠించబడిన శ్రీమతి ఇందిరాగాంధీ విగ్రహం ఆవిష్కరిస్తారు; తర్వాత కాంగ్రెస్ భవనంలో సభ జరుగనున్నాది.

అనంతరం పోలీస్ పెరేడ్ గ్రౌండులో బహిరంగసభ అనంతరం అక్కడనుండే మద్రాసు తిరిగిపోతారు.

ప్రధాని రాక వార్త మా మూలపల్లెలకుకూడా వ్యాపించిపోయింది. ఆ రోజు తెల్లవారు మూలంనుండి మన యువప్రధానిని దర్శించడానికి తండోపతండాలుగా ప్రజలు తరలివచ్చేటున్నారు; అఖండంగా, హార్దికంగా స్వాగతం ఇచ్చేటున్నారు.

• • •

కాంగ్రెస్ భవనం తుదిమెరుగులు



వేరు రేపట్లో పూర్తి చేయబడుతుంది. అంతా పూర్తికాకుండా ఈ రోజుచూస్తేనే కళ్లు జిగేల్‌మంటున్నాయి ప్రధాని ఆంతమ్యకు తగినట్లుగా సర్వాంగసుందరంగా హృదయంగమంగా తయారైంది ఆ భవనం!

జనార్ధనరెడ్డి

కాంగ్రెస్ నాయకుడు శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి 17 తేదినుండి నెల్లూరులో కూర్చుని కాంగ్రెస్ భవనం తుది రూపురేఖలను పర్యవేక్షిస్తున్నారు భవనం కొరవసరవ పనులు రాత్రి పగళ్లు శరవేగంగా జరుగుతున్నాయి. భవన ప్రాంగణం కాంగ్రెస్ యువకులతో సందడిగా కళకళలాడుతున్నది

సూళ్లూరుపేట బ్రిడ్జి కూలి పోలేదు!

సూళ్ళూరుపేట బైపాస్ రోడ్డుపై నిర్మించబడిన కొత్త బ్రిడ్జి ఒక్క లారీపోగా కుప్పకూలిపోయిందని గతవారం ఇచ్చిన వార్త పొరబాటని తెలిసింది బ్రిడ్జి గాని, బ్రిడ్జి స్తంభంగాని చెక్కుచెదర లేదు. చివర అప్రోచ్ మెటల్ రోడ్డు కాంక్రీటు గ్రావెల్ కుంగి లారీ కూరుకుపోయిందని; అంతకుతప్ప అసలు బ్రిడ్జి క్షేమంగా వుందని తెలిసింది. మొన్న వెలుపల నమయం తప్ప ఆ బైపాస్ రోడ్డు మీదా ట్రాఫిక్ వదల బడలేదనికూడా తెలిసింది అయితే ఆ బ్రిడ్జి ఎత్తు దాంట్ని కట్టింగులోనే లోపమున్నదని అంటారు

పై పొరపాటుకు చింతిస్తూ మా పాఠకులు ఈ వార్తని గమనించాలని కోరుతున్నాము.

మరణాలు

ఇందుకూరుపేట మండలం కతిరి పాలెం వాసి, పెద్దరైతు, సౌమ్యుడు శ్రీ రేబాల దశరథరామరెడ్డిగారి సోదరి భర్త అయిన శ్రీ టంగుటూరు లక్ష్మినరసారెడ్డి (76) దీర్ఘ అస్వస్థతతో వుండి 14 తేదీన గతించారు. ఆయనకు ఐదుగురు కుమారులు, ఒక కుమార్తె వున్నారు. శ్రీ టంగుటూరు వెంకటకృష్ణారెడ్డి ఆయన పెద్దకుమారుడు శ్రీ జె వి రెడ్డి ఆయన అల్లుడు

• • •

బ్రాహ్మణక్రాక వాసి, తిరుపతి పెద్ద కంట్రాక్టరు శ్రీ వంటేరు కోదండరామరెడ్డి అల్లుడు మద్రాసు సిస్టెంటు పోస్టు మాస్టర్ జనరల్, బల్లవోలు వాసి శ్రీ పి. వేణుగోపాలరెడ్డి 12 తేదీ మద్రాసులో తన కుమార్తె (6) కుమారుడు (3) తోటి మోటార్‌సైకిల్‌లో పోతూ ప్రమాదానికి గురైన ఆయన, ఆయన కుమార్తె దుర్మరణం పాలైనారు; మూడేళ్ళ మగబిడ్డ మాత్రం దెబ్బలతో బయటపడ్డానట ఘోరమైన విషయం!

• • •

ఉమ ప్రింటింగు ప్రెస్ యజమాని, శాంతస్వభావి శ్రీ బి రంగయ్య (65) 17 తేదీ గుండెపోటుతో మరణించారు ఆయనకు భార్య, ఒక కొడుకు, ఇద్దరు కుమార్తెలు వున్నారు. డాక్టర్ సుబ్బలక్ష్మి ఆయన కోడలు

పై కుటుంబాల వారందరికీ మా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాము

నీటిమట్టం

(15 తేది లెక్కల్ప)

కనిగిరి రిజర్వాయరు	21 0 అ.
సర్వేపల్లి రిజర్వాయరు	8.75 అ.
నెల్లూరు చెరువు	16 55 అ

నెల్లూరు బజారు

మొలగొలుకులు (9672) పుట్టి	1900-00
ఐ ఆర్ 20	1800-00
2508	1700-00

కొత్తరకముల పో పెంకులు వచ్చియున్నవి
ఒకసారి విచ్చేయండి ఫోన్: 3905

నాళం రమణయ్య, టింబర్ మర్చంట్
11/128, పాత పెద్ద ఆసుపత్రి రోడ్డు సంతపేట-నెల్లూరు
మా అంగడి జనరల్‌హాస్పిటల్ వద్దనుండి సంతపేట నాటుకొయ్యల అంగళ్ళవద్దకు మార్చబడినది, గమనించగలరు.

పెద్ద హాలు బాడుగకు

నెల్లూరు టౌను సెంటర్లో హోటల్ అనురాగ్ కాంప్లెక్సులో సుమారు 2000 చదరపు అడుగులు వైశాల్యం కల్గిన పెద్ద హాలు 8 రూములు ఆఫీసులకు లేక గోడౌన్లకు బాడుగకు ఇవ్వబడును.

వివరములకు : హోటల్ అనురాగ్
వి. ఆర్. సి సెంటర్-నెల్లూరు
Phones : 3601 to 3605

ఇండ్ల స్థలం; మాగాణి పొలం అమ్మబడును

మా తాలూకా గొలగమూడి, కనుపర్తిపాడు రోడ్డుకు అనుకొని తూర్పువైపున 100 అంకణములు గాని, కనీసం 200 అంకణములు గాని ఇండ్లస్థలాలు అమ్మకమునకు గలవు.

... గ్రామంలో మూలబిడు ... 2.28 ఎకరములు నెల్లూరు ... పెద్ద ... గల మాగాణి భూమి అమ్మకము గలదు. వివరములకు :

W. శీతారామయ్య
11-29-1 ఎస్.వి కాలనీ ఎ కె నగర్, నెల్లూరు-4

• శ్రద్ధాంజలి •



బచ్చు రంగయ్య

ప్రొప్రయిటర్ : ఉమా ప్రింటర్స్, నెల్లూరు.

17-12-1987 తేదీ ఉదయం

6-50 గం॥కు పరమపదించిరి.

వారి పవిత్రాత్మకు

శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

భార్య : కుంతీదేవి

కుమారుడు : సురేష్‌బాబు కోడలు : డా॥ సుబ్బలక్ష్మి

కుమార్తెలు: వాణీదేవి, పద్మాసిని

అల్లుడు : కె. పూర్ణచంద్రరావు, M.Tech

మనుమరాండ్రు : ఉమా అండ్ కీర్తి

సోదరులు : సుబ్రహ్మణ్యం, బుజ్జయ్య

మరదళ్లు : సుబ్బమ్మ, శేషమ్మ

ఆర్. ఆర్. స్టోన్‌క్రషర్ ఆర్. ఆర్ స్టోన్‌క్రషర్ ఆర్. ఆర్. స్టోన్‌క్రషర్

ఫ్యాక్టరి : గొల్లపల్లి, గూడూరు మండలం నెల్లూరుజిల్లా

హెడ్డాఫీసు : 15/839 వెంకటాచలం పురము నెల్లూరు-2.

బ్రాంచి : పార్కు ప్రక్కన, వరదానగర్, గూడూరు, నెల్లూరుజిల్లా.

మిలమిల మెరుగు మెటల్ స్టోను, కలకలలాడు బుజుగు స్టోను
గృహనిర్మాణాలకు, రోడ్డులకు, వస్నెపైన, ఎన్నికైన, మన్నికైన స్టోను
గూడూరు సమీపాన 'గొల్లపల్లి'లో మన కందుకూటులో మెలసిన స్టోను.
అవసరంలేదికవింతోదూరాభారం శ్రమపడి మద్రాసు రానూపోను
గొల్లపల్లి, పెడిరెడ్డి ఎక్ఛేంజ్ '28' అది ఫ్యాక్టరీ ఫోను; '4141' ఇది నెల్లూరు ఫోను.

కాంగ్రెస్ భవనం

(1వ పేజీ తరువాయి)

కాంగ్రెస్ భవనం ముఖం చూసినవారు లేరు. క్రమంగా గోడలు శిథిలమై పోయాయి. లోపలంతా కలుపుమొక్కలు పెరిగాయి. అధికారంలో లేకపోవడంతో అక్రమంగా మొదలైనాయి వాటి కాపురాలు. వాటి వల్ల పూర్తిగా కాంగ్రెస్ భవనం కొట్టంలాగా ఉపయోగపడింది. ముందువైపు ముళ్ళ పొదల మాటున నల్లరాయిపై 'జిల్లా కాంగ్రెస్ సంఘం' అనే బోర్డు మాత్రం వ్రేలాడుతూవుండేది!

కాంగ్రెస్ పరిస్థితి దిగజారగా, దీనంగా, దయనీయంగా పడివున్న ఈ భవనానికి మోక్షం ప్రసాదించే అదృష్టమూ, శాపవిముక్తి కల్గించే అవకాశమూ శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డికి దక్కాయి. అధికారం కోల్పోయి, ప్రజల తిరస్కారంతో అవమానితులై, కకావికలయి పోతుండిన కాంగ్రెస్ కార్యకర్తలకు చేతినిండా పనికల్పించడానికి; తమకు రాజకీయ భిక్ష పెట్టిన మాతృసంస్థ రుణం తీర్చుకోవడానికి జనార్ధనరెడ్డి ఈ ప్రయత్నం మారంభించారు. కలెక్టర్ కుమారి మహాదేవరావు అక్రమ ఆక్రమణల తొలగింపులో సహాయపడి స్థలం ఆయనచేతికి అప్పగించారు.

స్థలమైతే వచ్చిందిగాని, చేతిలో చిల్లి గవ్వలేదు. అధికారంలో వుండివుంటే విరాళాలు వరదలై పారివుండేవి. కాంగ్రెస్ వాదులందరూ ఊరగొట్టిన నాగేళ్ళలాగా పడివున్నప్పుడు ఎవరైతే మాత్రం ముఖమెందుకు చూపుతారు? అయినా జనార్ధనరెడ్డి ఆశ, ఆలోచనలు చాలా బలంగానే వుండినాయి. నాలుగు గోడలులేని, కప్పులేని ఆనాటి కాంగ్రెస్ భవనం ఆయనకు అయోమయంగా కనిపించలేదు. రీకార్డు దిన్యరమ్య దేవేంద్రభవనంగా తీర్చిదిద్దాలని కలలు కన్నారు. కాంగ్రెస్ వాదులను, అభిమానులను కలుపుకొని, ఎన్ని విరాళాలనో పైసాపైసా కూడబెట్టి దేశంలో ఏ జిల్లాకు లేనంతటి భూరి భవనాన్ని నిర్మించవలెనని.

మధ్యలో ఎన్ని ఆవాంతరాలో? నాదెండ్ల ప్రహసనంతో కాంగ్రెస్‌పార్టీ నవ్వులపాలైంది. ఇందిరాగాంధీ మరణంతో జవసత్వాలు కోల్పోయింది. ఒకటికి మూడు ఎన్నికల్లో ఘోర పరాజయం చవిచూచింది. అడుగడుగున ఈ గండాలెన్ని ఎదురైనా, ఎదురీది నిల్చి, కాంగ్రెస్‌వాదుల చిరకాల స్వప్నాన్ని వాస్తవం చేశారు.

రేపు 22వ తేది ప్రధాని రాజీవ్‌గాంధీయే స్వయంగా వచ్చి, స్వహస్తాలతో ఈ సువిశాల, సుందర భవనానికి ప్రారంభోత్సవం చేయబోతున్నారు. అప్పుడే ఆ భవన ప్రాంగణంలోనే దేశ సమైక్యతకోసం ఆత్మబలిదానం చేసిన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నిలువెత్తు విగ్రహావిష్కరణ కూడా జరుగుతుంది. 1984 ఆగష్టు 1 తేది భవన నిర్మాణానికి శంకుస్థాపన జరిగేరోజు, "కాంగ్రెస్ సెంటినరీ భవన్"గా నామకరణం చేయాలని అనుకున్నారు. ఆ తర్వాత కొద్దికాలానికే ఇందిరాగాంధీ ఆత్మత్యాగం చేసింది. అందుకు గుర్తుగా ఇప్పుడీ భవంతికి "కాంగ్రెస్ సెంటినరీ ఇందిరాభవన్"గా పేరుపెట్టారు. ★

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి నాయకత్వం వ్యక్తం చేస్తున్నది తెలుగుదేశం ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి కాంగ్రెస్‌కు, కేంద్ర ప్రభుత్వానికి శ్రీనివాసులురెడ్డి ప్రయత్నాలు ఎంతవరకు తోడ్పడగలవనే భయం మాత్రం తెలుగుదేశం నాయకత్వాన్ని పట్టుకున్నది. హైకోర్టులో విచారణలో వున్న అవినీతి ఆరోపణలకు శ్రీనివాసులరెడ్డి ప్రకటనలు తోడవడంతో పాటు, ఆయన ఇతర మార్గాలద్వారా చేస్తున్న ప్రయత్నాలుకూడా తెలుగుదేశం నాయకత్వానికి కొంత కలవరం కలిగిస్తున్నాయి.

శ్రీనివాసులురెడ్డి ఇప్పటికే 35 ఆరోపణ పత్రాన్ని రాజభవన్‌కు వెళ్ళి స్వయంగా గవర్నర్‌కు అందజేశారు. గవర్నరు వాటిని కేంద్ర హోంమంత్రిత్వశాఖ పరిశీలనకు పంపినట్లు భోగట్టా! వాటిపై అభిప్రాయంకోసం రాష్ట్ర ప్రభుత్వానికి పంపడం హోంమంత్రిత్వశాఖ తిరుగా చేస్తూంటుంది. శ్రీనివాసులరెడ్డి ఆరోపణలతో మరొక దస్తాన్ని కూడా గవర్నరుకు అందజేసే ప్రయత్నంలో వున్నారు. అంతటితో ఆగక, జనవరి 11 తర్వాత ఏదో ఒక రోజున ఢిల్లీ వెళ్ళి ప్రధానమంత్రిని, రాష్ట్రపతిని స్వయంగా కలుసుకొని ఆరోపణ పత్రాలను అందజేసే సన్నాహాలలో వున్నారు. కేంద్ర ప్రభుత్వం ఏదైనా చర్య తీసుకోదలిస్తే ఇవన్నీ ఉపయోగపడతాయి.

కాంగ్రెసు నాయకులనుంచి కాకుండా నిన్నమొన్నటి వరకు అధికారంలోవుండి కాంగ్రెసును చెరతిట్టిన శ్రీనివాసులరెడ్డి నుంచి అందిన ఆరోపణలపై చర్య తీసుకోవడం కేంద్రానికి కొంత సులువు అవుతుంది. అందుకే శ్రీ రామారావు భయపడుతున్నారు. శ్రీ రామారావు ప్రభుత్వంపై కేంద్రం ఒక విచారణసంఘాన్ని నియమించడం తథ్యమనే అభిప్రాయం రాష్ట్ర రాజధానిలో వ్యక్తమౌతోంది. ఒకవేళ అదే జరిగితే రామారావు రాజీనామా చేయవలసి వుంటుందా? లేదా? అన్నది చర్చనీయాంశంగా వుంది. రామారావు రాజీనామా చేయకపోతే కేంద్రం డిస్మిస్ చేస్తుందా? రాబోవు రాగల పరిణామాలు ఏమిటి? ఇటువంటి పరిస్థితి తలెత్తితే తెలుగుదేశం శాసనసభ్యులు చాలామంది తమవైపు తరలిరాగలరని, తాను ముఖ్యమంత్రి కాగలనని శ్రీనివాసులరెడ్డి కలలు కంటున్నారు.

నాదెండ్ల భాస్కరరావు వలె మరొకసారి తెలుగుదేశం నాయకుడిని ముఖ్యమంత్రిచేసి తప్పిదాన్ని మరొకసారి కేంద్రం చేయబోదని కాంగ్రెసు నాయకులు భావిస్తున్నారు. ఇటువంటి పరిణామాలే కనుక సంభవిస్తే కొంత కాలంపాటు రాష్ట్రపతిపాలన విధించడమేనని రాష్ట్ర కాంగ్రెసు నాయకులలో అధికులు భావిస్తున్నారు. శ్రీ రామారావు శాసనసభకు సమర్పించిన 123 పేజీల సమాధానపత్రం ఇటువంటి పరిణామాల నుంచి ఆయనను ఎంతవరకు రక్షిస్తుందో వేచి చూడవలసివుంది. ★

జిల్లావార్తలు

(6వ పేజీ తరువాయి)

పూడికచేత, ప్రకాశం జిల్లాలోని మాగాణి భూములను ముంచేస్తున్నదట. నెల్లూరు చెరువు కలుజునుంచి వచ్చేనీరు, వర్షపు నీరు కప్పలకాలువ గుండాపోయి సముద్రంలో కలవాల్సి వుంది. ఈ డ్రైనులో నాలుగు అడుగుల పూడిక వుందట. రైతులు ఈ విషయాన్ని పదేపదే మొరపెట్టుకోగా పోయిన ఏడాది రెండులక్షలు ఎస్టిమేటువేసి టెండర్లు పిలిచారట కాని పని జరగలేదు.

పోయిన నెల తుఫానువల్ల ఈ కాలువ పొంగిపొర్లి మాగాణి పైరు, ఐ. ఆర్. 20 నారు నీటిపాలైనాయట. అధికారు లింత నిర్లక్ష్యంతో తమనోట మట్టికొడుతున్నారని కనుపర్తిపాడు, కొండాయపాలెం రైతులు ఆవేదన చెందుతున్నారు.

గూడూరు బి. జె. పి.

గూడూరు భారతీయ జనతాపార్టీ అధ్యక్షులుగా శ్రీ కమ్మిలి వెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ వాయుగుండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శిగా శ్రీ ఎన్. రాధాకృష్ణారెడ్డి, సహాయ కార్యదర్శిగా శ్రీ పి. నరసింహారావు, కోశాధికారిగా శ్రీ వి. రమణారావు ఎన్నికైనారు.

9 మంది మండలాధ్యక్షులు తిరుగుబాటు చేశారు

మాజీ రెవిన్యూ మంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డికి మద్దతుగా తొమ్మిది మండలాల అధ్యక్షులు తెలుగుదేశంపై తిరుగుబాటు ప్రకటించారు. చిల్లకూరు మండలాధ్యక్షుడు శ్రీ యారం వెంకటసుబ్బయ్య, వాకాడు-శ్రీ నవాబ్ రెడ్డి శ్రీనివాసులురెడ్డి, కోట- శ్రీ పూడి సుబ్బరామయ్య, పెళ్ళకూరు - శ్రీ బత్తిన రత్నయ్య, చిట్టమూరు- శ్రీ గంగర మార్కండేయనాయుడు, ఓజిలి - శ్రీ పి. పెంచలయ్య, కోవూరు - శ్రీ పిచ్చిక రమణయ్య, తోటపల్లిగూడూరు-శ్రీ టి. గోవిందయ్య, కొడవలూరు - శ్రీ శ్రీరంగారెడ్డి ★

జనవాణి

(3వ పేజీ తరువాయి)

మన సంఘమా? దీనికికూడా ఒకటెండా, కార్యవర్గాలు ఏంటి? కార్యవర్గాల అధ్యక్షులు, కార్యదర్శులంటూ ఏదో పెద్ద పలుకుబడిన రాజకీయనాయకులమాదిరి ప్రకటనలు ఇవ్వడమేంది? అసలు శివయ్యసేన అంటే ఏమిటో మాజీ రెవిన్యూ మంత్రి శ్రీనివాసులురెడ్డిగారే ఒక ప్రకటన చేయ్యాలి.

నెల్లూరు -వి. నరహరి



•• ఉత్తరక్రియలు

మా తండ్రి

టంగుటూరు లక్ష్మీనరసారెడ్డిగారు

14-12-87 తేది సోమవారం స్వర్గస్థులైనారు.

వారి ఉత్తరక్రియలు

22-12-87 తేది మంగళవారం సాయంత్రం నిలుపు

23-12-87 తేది బుధవారం ఎత్తురేవు

ఇందుకూరుపేట మండలం కుడితిపాళెంలో జరుగును.

టంగుటూరు కృష్ణారెడ్డి & బ్రదర్స్

శివారెడ్డి పద్యాలు

దాక చెత్తుకోని

దా చెత్తుకోని దూరాయి నీ నే సి
ఎప్రేగాంగి తెలుగు దేశమ్మైయ్యె
స్త్రైము స్వర్గ గాంధిన్కి థిల్లీ గాక్త
రామరాజు శేష్టు శైలధార్డి!

దుమ్ము బల్లి దుమ్ము దులిపోయు తలగాయు
వాయుగొట్టి రాజు వనవెళ్లి
శామసేవు వారిలి ఆరిదాన దారిక
ఫుత్త దాటుగా ఫుట్ట్యపిదుగు!

తిక్కరెడమకోని తిరిగ వచ్చేవాడు
మూకమూ వ్రేలదేసి మూటముల్లె
నత్తుకోని. థిల్లి నచ్చివాయికదాడు
స్త్రైమిస్తు! నిన్ను వలుకరిరు!

మెత్తకోతిదిప్పి చిత్తమూడించాలి
లేదంటె ఎవడు చెప్పకెయుడు
యూరిగల్లో మెరుగు యూపద్మనగ్రం
కొంతవిరకు కవిని కదలించిరి!

సినిమాలు

సినిమాలకచ్చి చెరిరాయులోవాన్ని
యువతరాన్ని, పాట పున్నకము,
అగ్రహించకండి, ఆయానపడకండి
పొరబట్టకండి! నోరజార!

నాగరికముపేరు నకివొద్దు నెల్లూరు
అదమగాడు ఒట్టి తెడలేదు
పిక్కురంటి మతపిచ్చి పున్నారమ్ము
జరోకరకము సెర్పు. ఇంకా జాతు!

చిరంజీవి శీనయ్య

ఎక్కడ రాముడిపాలెము
ఎక్కడ లాల్జెని మృత్యు కై ప్రైశ, యు
ద్దెక్కడి మరణము గు డె
వ్యక్కలాయె యూ విపార గ్రత దెవిబడ!

శేకలేక పుట్టి విశైక పుత్రుండు
జరుపదేళ్ళలోపు యెంగుదాయి
కలిపోయె 'శీను' కల ప్రవాహంలో
యంతలోనె యముడు గొంతుగోసె!

కాంగ్రెసు భవనం

నీవు లేకపోతె నెల్లూర్లో కాంగ్రెసు
భవనమెక్కడుండి, బయటమంట
నీ ఫలత్త శ్రమల నెరుంగుదు నేడు
మల్లార్జన మాణిమంత్రివర్య!

రాజీవగాంధి

నెరోలేపామూపా నెల్లూర్లో రాజీవ
గాంధి ఒడుగుమోప్తె ముందుగానె
కవిని నేమబొయ్యి కరదాలనము జేస్త
మల్లెపూల దెన్త మెల్లా జేస్త!

కొద్ది సీట్లు కలవు

వెంటనే చేరండి. ప్రభుత్వ I. T. I. లో అప్లికేషను వేయకున్నను చేర వచ్చును ఫిట్టరు, ఎలక్ట్రీషియను, డ్రాఫ్ట్సమెన్ సివిల్‌లలో సీట్లు కలవు.

శ్రీ భవాని ఐ.టి.ఐ.

రంగనాయకులపేట-నెల్లూరు.

మీ సర్టిఫికేట్లు, డాక్యుమెంట్లు బ్లూ ప్రింట్‌లు, వగైరాలకు మీరు ఇచ్చినవెంటనే మా

ఆటో జెరాక్సునందు

విద్యుత్ సరఫరా అంతరాయం యేర్పడినప్పటికీ, జెనరేటరు సౌకర్యముతో ప్రింట్లు సకాలములో పూర్తిచేసి ఇవ్వగలము.

ఆటో జెరాక్స్

శాథాథియేటరు ఎదురు-నెల్లూరు

గ్రామ్స్: జెరాక్స్ ఫోన్: 3649

ఎదురుగాలి

(2 వ పేజీ తరువ)

చివరకు ఆయనకు అంతటినత్తా మిగలక పోవచ్చు! ఎన్. టి. ఆర్. వ్యతిరేకశ అనుచరు హోరకు అడుగుతున్నారు. కాంగ్రెసు నరిలి శ్రీ జనులురెడ్డి రామారావును ప్రత్యర్థియంగా భావించే పరిస్థితులుకాని, ఆపు కావి కపించడంలేదు. చివరకు శ్రీనివాసులు రెడ్డి కాంగ్రెసు అధిష్ఠానం దృష్టిలో రామారావు వ్యక్తిత్వాన్ని కొంతవంతైనా దెబ్బ తీసి బల్యాన్ని సాధించిపెట్టవచ్చు!

రాజకీయంగా కాంగ్రెసు నుంచి, శ్రీనివాసులురెడ్డినుంచి ఎదురవుతున్నవవాలు కంటె హైకోర్టు విచారణలో వున్న కేసుల రామారావును ఎక్కువగా కలవర వస్తున్నాయి. హైకోర్టుకు పోటీగా శనవద్దాన్ని, సమాధానాన్ని ప్రజలకు తెలియజేయడానికి రామారావు అసెంబ్లీని వుపయోగించుకుంటారు.

★

శీనయ్య భవిష్యత్

(2 వ పేజీ తరువ)

ఇంకెంత కాలం మౌనంగా వుంటారు? తెలుగుదేశం (శీనయ్య) అంటూ పార్టీని చీలుస్తారా? సి. పి. ఎం., కాంగ్రెసేతర ప్రతిపక్షాలను అక్కట్టుకుని నాయకుడు అవుతారా? నాగేశ్వరరావు, కృష్ణుల సహకారంతో తానొక కొత్త ప్రాంతీయపార్టీ పెడతారా? ఇందులో ఆయన తరక మేంటో ఆయనే ఆలోచించుకోవాలి.

బలుపుకాదు, వాపు

ఇదివరకు కె. శ్రీనివాసులురెడ్డి ఇట్లా అంటున్నారు:

శీనయ్య శకసభలకు వచ్చినజనాన్ని చూచి అదంతా తనగౌరవకనమే అనుకుంటున్నట్టుంది. అది రామారావుమీద ద్వేషమే గాని శీనయ్యమీద అభిమానంకాదు. శీనయ్యదంతా తనలేని జాతర, ఆయన వెనకవున్న పెద్దలు స్వార్థపరులు; రాష్ట్ర క్షేమాన్ని, ప్రయోజనాన్ని ఆకాంక్షించేవారు కాదని గమనించాలి.

★

నెల్లూరు సంగతులు

(4 వ పేజీ తరువ)

రులు మందిపిల్లు మరి మొహమోట్టి. కట్టుకోకలలో ధనవంతులైపోతున్నారు; వాళ్ళున్నారని మునిసిపల్ ఆరోగ్యశాఖ సిబ్బంది ఖలుస్తున్నారు. పున్న వాస్తవం ఇది!

వీధుల్లో చెత్త చెదారం ఎత్తేవారు లేరని; దీనివల్ల వీధులు దుర్గంధభూయిష్ఠం కావడమేకాక దోమలు, ఈగలు, పందులు పెంపకంతున్నాయని ఆమె చెబుతున్నారు. ఆమె చెప్తున్న ఈమాట ఒక్కరోజా? ఇంకొన్నిచోట్ల చెత్తతొట్టికూడా లేక వీధిలోపోసిన చెత్త వగాలానికి ఎత్తక ఉక్కులు పందులు దెల్లాచెదరుచేసి పరమ అసహ్యంగా వుంటున్నది.. ఈ గలీజు దృశ్యాన్ని చూడదలుచుకుంటే మీరు ఎక్కడికో పోవలసిన అవసరం లేదు. 'అమీర్‌రైతు' వద్దకువస్తే చాలు; కనపడుతుంది!

"ఏదైనా ఇంటి తిపేసకు ఒక బంతి ఇటుక, ఇసుక తోలించుకుంటే ఎక్కడుంటారో దాన్ని పసికట్టేస్తారు; ఉక్కుల్లాగా మొరిగి, వేధించుకుపోతారు ఈ దుర్మార్గం కౌన్సిలర్లకు తెలియదంటారా?" అంటుంది ఆ సోదరి. అది ఆరోగ్యశాఖకు సంబంధంలేదు; టవున్ ప్లానింగు శాఖది దీని అధిపత్యం, నిర్మాణాలలో జరుగుతున్న అరాజకాన్ని చూస్తుంటే మునిసిపాలిటీలో ఈ శాఖ ఒకటి వుందా లేక చచ్చిందా అనిపిస్తుంది. ఇవి మరమ్మత్తులకు ఆలవాలంగా తయారయ్యాయి. ప్రజలే వారిని ప్రలోభపరచి చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తుంటే ఇక ఆపేదెవరు? కౌన్సిలర్లు అడిగితే వారికి ఓట్లు ఎవరేస్తారు? మనది ప్రజాస్వామ్యం సోదరీ, ప్రజాస్వామ్యం! ఇటువంటి సామాన్యమైన విషయాలను సహించగలిగితేనే మనుగడ, సరేనా?

అడిగితే నెమ్మదిగా సమాధానంకూడా చెప్పరని అంటుందామె, ఇది ఇంజనీరింగు శాఖ వ్యవహారమనుకుంటాము.

లైటు సంగతి మరీ అలందరగావుందని, మానెలో అమృతం, వియ్యంలో ఇల పాల పిండి, తనవుదాదిలో మెత్తటి.... ఈ విధంగా ప్రతివస్తువు కల్తీగావుంటే ఆరోగ్యశాఖ ఏమి చేస్తున్నది అని ఆమె ప్రశ్న. ఆఫీసులో నిశ్శబ్దంగా వుంటుంది గదా!

పాలకం ఛైర్మన రమేష్‌రెడ్డి రాజకీయాల్లో మునగానాం తేలానాంగా వున్నారు వాటినుండి బయటకొస్తే తప్పక చెప్పాలిందా!

డి. సి. సి. బ్యాంకు రుణాలు

నెల్లూరు జిల్లా కేంద్రసహకార బ్యాంకు 1987-88 ఆర్థిక సంవత్సరంలో దీర్ఘకాలిక రుణాలుగా మూడుకోట్ల 40 లక్షల రూపాయలు ఇస్తుందని బ్యాంకు అధ్యక్షుడు శ్రీ సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి తెలియజేస్తున్నారు.

ఇప్పటిదాకా 46 లక్షలు ఆప్పు ఇచ్చామని, అందులో 17 ట్రాక్టర్లకోసం కూడా ఇచ్చామని, ఈ అప్పులవల్ల 300 మంది రైతులకు ప్రయోజనం కలిగిందని ఆయన చెపుతున్నారు. అంతేగాక జిల్లాలో మరొక 11 కొత్త డి.సి.సి. బ్యాంకు శాఖలు ప్రారంభిస్తాముకూడా అంటున్నారాయన.

కళాకృష్ణ నాట్యం

నటరాజ రామకృష్ణ శిష్యుడు కళాకృష్ణచే ఆంధ్ర నాట్యప్రదర్శన ఇటీవల కళాభారతి ఆధ్వర్యంలో టౌన్‌హాలులో జరిగింది. రెండున్నర గంటల ప్రదర్శన ఎంతో మనోజ్ఞంగా సభికులను అలరించింది. మధ్యలో చిన్న సమావేశం; శ్రీ కోట సుబ్రహ్మణ్యశాస్త్రి, కొత్త టి. పి. ఆర్. వేగా మళ్ళీ కవిత్వవ పాలనై వి. రత్నంగారు పాల్గొన్నారు. కళాకృష్ణకు మొమెంటో ఇచ్చి సత్కరించారు. శ్రీ హనుమంతరావు స్వాగతించగా, ఉపాధ్యక్షుడు శ్రీ కృష్ణగోపాల్ వందనాలు చెల్లించారు.

జనవరి పదోతేది ఎన్. లలితాకుమారి, కె. రమాకుమారిల నేత్రాదానములు.

సందేశంశం

పుష్యమాసం

21-12-87తేది సోమవారం పుష్యమాసం ప్రారంభం. శూన్యమాసం.

25-12-87 తేది క్రిస్టమస్

డిసెంబరు తిథులు

19	శని	చతుర్దశి	రా 2-02 గం. వ.
20	ఆది	అమావాస్య	రా 12-25 ,,
21	సోమ	పాడ్యమి	రా 10-42 ,,
22	మంగళ	విదియ	రా 8-28 ,,
23	బుధ	తదియ	రా 6-11 ,,
24	గురు	చతుర్థి	సా 3-54 ,,
25	శుక్ర	పంచమి	సా 2-28 ,,

-స్వయంపాకుల శ్రీనివాసులు.

PRESENTING

THE NEW RUGGED MOBIKE



* 30% Stronger frame
* 70% Stronger front fork
* Heavy duty shock absorbers
* New engine-gives 57 km per liter under normal riding conditions
* Wider rim and tyres- 2.75 front, 3" rear
* Deeper, longer mudguards

Strap up your helmet for safety

* Unique twin warranty
* Proven reliability-over 1,30,000 AX 100 owners

TVS-SUZUKI AX 100 R

BUILT TOUGH TO LAST LONG

Authorised Dealer :

M. G. BROTHERS

Dargamitta, NELLORE-524 003 Ph. 4976, 6413.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ముత్తుకూరు

బంగారు నగల వేలం

దిగువ తెలియజేసిన నెంబర్లుగలవారి బంగారు నగలు 26-12-87 తేది సా. 4 గంటలకు మా బ్యాంకు ఆవరణంలో బహిరంగముగా వేలం వేయబడును వేలములో పాల్గొనదలచినవారు వచ్చి పాల్గొనవచ్చును. ఇతర వివరములు బ్యాంకు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును. వేలం ఎలాంటి కారణములు తెలుపకుండ తిరస్కరించుటకును మరియు వేలం వాయిదా వేయుటకును బ్యాంకువారికి సర్వహక్కులు గలవు.

Ag. 10/797	10/1032	10/1120	10/1217	10/1243
10/1259	10/1313	10/1357	10/867	10/1177
10/1213	10/1222	10/1255	10/1274	10/1349
10/1370.				

-బ్రాంచి మేనేజరు.

నేటితారలకు పాత్రపై శ్రద్ధ లేదు!

అలనాటితార బి. సరోజాదేవి ఆవేదన

"షూటింగ్ విషయం?" ఇప్పటి తారలు ప్రవర్తిస్తున్న తీరు చూస్తుంటే ఎంతో ఆవేదన కలుగుతుంది ఎంతో కోపం వస్తుంది కూడా" అంటారు బి. సరోజాదేవి. ఈమె రాజలక్ష్మి ఆర్ట్ పిక్చర్సువారు అక్కినేనితో నిర్మిస్తున్న చిత్రంలో నటించడానికి హైదరాబాదు వెళ్ళేముందు ఒక తమిళ చిత్రం సెట్‌లో కలిసినప్పుడు ఇలా అంది: "అసలు ఇప్పటితారలు కొందరు సెట్‌కు రావడమే ఎంతో ఆలస్యంగా వస్తారు. మాలాంటి పాత ఆర్టిస్టులంటే ఏమాత్రం గౌరవించరు. ఏమిటో సెట్‌లో అందరితో వికవికలు పకపకలు; సీనియర్ డైరెక్టర్లు తారసపడితే మేకప్ మ... తీసుకోవడమే గాని, వాళ్ళు ధరిస్తున్న పాత్ర ఏమిటో; దానిని ఎలా ఒప్పించాలో కాలవ శ్రద్ధ ఉన్నట్లు కనిపించరు. త్వరగా షూటింగ్ ముగించి ఇంకో షూటింగుకు వెళ్ళాలని డైరెక్టర్ చేతులు పట్టుకుని బ్రతిమలాడుతారు. వీళ్ళల్లో స్వాగ్రూపులు ఆడరు. ఆ రోజుల్లో ఫోటోగ్రాఫ్ టెస్ట్ అయితేనేగాని హీరోయిన్ పాత్ర యిచ్చేవారు కాదు. మేం ఆ కాలంలో షూటింగ్‌కు వచ్చేవాళ్ళం. వచ్చినప్పటినుంచి ఆ పాత్రను ఎలా నటించాలి అనే విషయంమీదే దృష్టినంతా కేంద్రీక

> మద్రాసు విశేషాలు

రించి వుంచేవాళ్ళం. ఎక్కువ పిక్చర్లు ఒప్పుకునేవాళ్ళం కాముగనుక ఒప్పుకున్న చిత్రాలలో శక్తివంచన లేకుండా వినియోగించి నటించేవాళ్ళం. ఒళ్ళంతా కనిపించే డ్రెస్‌లను ధరించేవాళ్ళం కాదు. ధరిస్తే అప్పటి ప్రేక్షకులు చీదరించుకునేవాళ్ళు. డైరెక్టర్లను ఎంతో గౌరవించేవాళ్ళం. కాలానుగుణంగా మార్పులు రావడం సహజమేగాని మరీ ఇంత విపరీతమా" అన్నారు బి. సరోజాదేవి.

ఈమె తెలుగు, తమిళభాషల్లో ఇప్పటి ముఖ్యమంత్రులు ఎన్. టి. ఆర్., ఎం. జి. ఆర్.తో సహా పలువురు అగ్రనాయకుల సరసన హీరోయిన్‌గా నటించారు. "ససురాల్" వగైరా హిందీ చిత్రాలలో కూడా నటించారు. 160 చిత్రాలలో నటించాక ఇంజనీర్ శ్రీహర్షను పెళ్ళి చేసుకున్నారు. వీరి దాంపత్యాన్ని చూసి విధి దుష్టశక్తి ఓర్వలేక పోయింది శ్రీహర్ష అకాలమృత్యువు వాతపడటంతో సరోజాదేవి ఎంతో ఖిన్నురాలైంది. ఆ బాధ మరచడంకోసం మళ్ళీ సినిమాలలో నటించాలనుకుంది. పేకేటి శివరాం అల్లుడైన తమిళహీరో త్యాగరాజన్ నిర్మించే చిత్రంలో ఆమెకు అవకాశం కల్పించారు. మరో రెండు తమిళచిత్రాలతోపాటు మిద్దె రామారావు నిర్మించే శ్రీ రాజలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ చిత్రంలో ఇప్పుడు నటిస్తోంది.

బి. సరోజాదేవి లాంటి అలనాటి తారామణుల నుంచి ఇప్పటి తారలు నేర్చుకోవలసింది ఎంతోవుంది. ★



"అన్నా చెల్లెలు"లో శోభన్‌బాబు

మాటలుతప్ప ఫార్ములా చిత్రాల లక్షణాలన్నీ కలిగిన పుష్పకవిమానం

> సమీక్ష: గ్రిద్దలూరు గోపాలరావు

అంతకన్నా వేగంతో అనేక కొత్త పోకడలతో, ధోరణులతో ముందుకు దూసుకు పోతున్న సినిమా కళ ఉన్నట్టుండి వెనక్కు మళ్ళింది. అరుదశాబ్దాలనాటి మూగసినిమా మోజులోపడింది.

ప్రపంచంలోకల్లా ప్రప్రథమంగా న్యూయార్కులో "దిజాజ్‌సింగర్" అనే మాటల సినిమా ప్రదర్శించబడింది. ఆనాడు అది మొత్తం ప్రపంచాన్ని సంచలనపరిచింది. మనదేశం విషయానికొస్తే ఏభైఆరు సంవత్సరాల క్రితం "ఆలం ఆరా" అన్న హిందీ మాటల సినిమా ప్రదర్శించబడింది. దానితో మూకీ చిత్ర నిర్మాణానికి తెరపడింది.

టాకీ చిత్ర నిర్మాణం ప్రారంభమైనప్పటినుంచి సాంకేతికనైపుణ్యం ఎన్నో నూతన విధానాలను రూపొందించింది. ఆ కొత్తమార్గాల అన్వేషణలో "3-డి" చిత్రాలు వచ్చాయి. ఆపిదప "సినిరమా" "సినిమా స్కోప్" వగైరా అనేక ప్రక్రియలతో సినిమాల నిర్మాణం సాగింది. ఈ కొత్త టెక్నిక్‌వల్ల ప్రేక్షకులు ఎన్నో అనుభూతులు పొందారు, ఆనందించారు. ఇట్లా ఎంతో ముందుకు సాగిపోతున్న సినిమా విజ్ఞానం, ఆకస్మికంగా మూగబోయింది. మళ్ళీ మాటలులేని సినిమాల నిర్మాణం జరుగుతూవుంది. డిస్నీ సంస్థ మూగసినిమాల నిర్మాణం ప్రారంభించింది. ప్రముఖ ఆంగ్ల దర్శకుడు స్టీవెన్ స్పీల్ బెర్గ్ కూడా మాటలులేని సినిమా నిర్మాణానికి సన్నద్ధమవుతున్నారు. అది ఇలా వుండగా తెలుగు సినిమారంగంలో అవార్డులు పొందిన దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు, నటునిర్మాత శృంగార్ నాగరాజ్‌తో కలిసి "పుష్పక విమానం" పేరున మాటలులేని సినిమా తయారుచేశారు. మళ్ళీ మాటలులేని సినిమా నిర్మించిన ప్రథమస్థానం సింగీతానికే అనుకోవచ్చు భూమి గుండ్రంగా వున్నది అనడానికి నిదర్శనంగా సింగీతం నిర్మించిన మాటలు లేని సినిమాగూడా చెప్పుకోవచ్చు.

కథా పటుత్వము, సన్నివేశాల బలము, మంచి నటవర్గము వున్నప్పుడు సినిమాను మెప్పించేందుకు మాటలు పాటలు అంతఅవసరంలేదని గొప్ప భావుకుడైన చార్లీచాప్లిన్ ఎన్నెన్నో ఎన్నో చిత్రాల్లో రుజువుచేశారు. అంతెందుకు ప్రఖ్యాత బెంగాలీ దర్శకుడు సత్యజిత్‌రే చిత్రాలు చాలాభాగం మాటలు పాటలు లేని చిత్రాలుగ చేస్తుంటారు. కొన్ని సన్నివేశాల్లో శబ్దానికేకాదు నిశ్శబ్దానికి కూడా అమోఘమైన శక్తివుందని నిరూపించారు. ఈ కోవలో కొంతవరకు మన దర్శకులు విశ్వనాథ్, బాలచందర్‌ను చెప్పుకోవచ్చు. ఇప్పుడు సింగీతం శ్రీనివాసరావు అద్యంతము మాటలు లేని చిత్రం నిర్మించారు. ఇది గొప్ప సాహసమే!

పుష్పకవిమానంలో మాటలు పాటలు లేవన్న మాటేగాని, సందర్భానుసారంగా అనేకమైన శబ్దాలువచ్చాయి. ముఖ్యంగా నేపథ్యంలో సంగీతం తోడువుంది. కొద

—కొరవ 11వ పేజీలో

అక్కినేని కృష్ణల వ్యూహం ఏమిటో?

"నా కేపబిలిటీని ప్రజాసేవకే వినియోగించదలచాను", అని తరచు అంటూ వచ్చిన అక్కినేని నాగేశ్వరరావు ఇటీవల హైదరాబాద్‌కు విచ్చేసిన ప్రధాని రాజీవ్ గాంధీని కలిశారు. కృష్ణ, విజయనిర్మల కూడా కలిశారు. డిసెంబర్ 9వ తారీకు కేంద్రమంత్రి వల్లభరెడ్డి శ్రీనివాసులరెడ్డి మద్రాసులో హీరో కృష్ణను కలుసుకుని చర్చలు జరిపారు. త్వరలోనే అక్కినేని, కృష్ణలు ఢిల్లీవెళ్ళి మళ్ళీ రాజీవ్ గాంధీతో మంతనాలు జరిపేటట్టుంది సినిమా రంగంలో ఎక్కడ చూసినా ఈ విషయాల గురించే ముచ్చటించుకుంటున్నారు. ఈ చర్చల ప్రభావం 'తెలుగుదేశం' మీద ఎలా ఉంటుందనేది చర్చఅయింది

> మద్రాసు వార్తలు


—కొరవ 11వ పేజీ

BPL-TV

SANYO జపాన్ టెక్నాలజీతో

బెంగుళూరు ధరకు లభిస్తుంది

మోడల్	ఆంధ్రప్రదేశ్ ధర	బెంగుళూరు ధర
8601 L T	Rs. 10202-19	Rs. 9422-40
8701 L A N	11099-77	10197-20
8603 L A S	12908-42	11882-00
V C R	16035-00	14997-00



అదునాతన ఆడియో/వీడియో ఇన్‌పుట్ VCR/VCP లు సౌకర్యము
LAN, LAS & FST లకు మాత్రమే కలదు

AUTHORISED SALES & SERVICE DEALER

SAINATHAN & Co.,

NELLORE. Phone : 5078

చెవిటివారికి శుభవార్త

అన్ని వినికిడి సాధనములు, కార్డ్సు, బ్యాటరీలు, సైపులు ఇప్పుడు నెల్లూరులో కూడా లభించుచున్నవి. అన్నిరకాల వినికిడి సాధనములు మా డీలర్‌వద్ద సర్వీస్ చేయించుకొనండి.

డీలర్ : ఎస్. నాగేశ్వరరావు

గుప్త సిల్వర్ ప్యాలెస్ ఫోన్ : 6861

13/606 చిన్నబజారు, నెల్లూరు-524 001

EAR AIDS 4, North Usman Road,
T. Nagar, Madras-600 017 Phone : 440 361

వీడియో విహార్

★

న్యూటాకీస్ ప్రక్కనగల భవనము రెండవ గదిలో వీడియో లైబ్రరిలో వీడియో క్యాసెట్లు బాడుగకి యివ్వబడును మరియు లేటెస్టు మాడల్ వీడియో కెమరాతో బర్త్‌డే ఫంక్షన్స్ వివాహాది శుభకార్యములు, కలర్ కేసెట్లలో చక్కని మ్యూజిక్‌ను జోడించి ఫిలిములు తీయుదురు.

మా లైబ్రరీకి విచ్చేసి మమ్మల్ని ప్రోత్సహించండి.

వీడియో విహార్

నాగులమిట్ట రోడ్డు (న్యూటాకీస్ ప్రక్కన)

నెల్లూరు-1 ఫోన్ : 6327

పినాకినీతీరం

(ప్రత్యేక ప్రతినిధి)

ఎన్ని కష్టాలలో కాస్త సేదదీర్చుకున్నారు; ఎన్ని వంచనలకెదురైనా తట్టుకొని నిలుచున్నారు; ఎన్ని ఓటములు చవిచూసినా కుంగిపోకుండా ముందుకు సాగిపోతున్నారు. ఇవన్నీ ఎవరి గురించి అనుకుంటున్నారు? ఇంకెవరి గురించి? మన నెల్లూరు జిల్లా చేజర్ల మండలం ఆలూరుపాడు గ్రామానికి చెందిన రాజకీయ కురువృద్ధుడు, మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎమ్మెల్సీ అభ్యర్థి, మాజీ ఎంపీ అభ్యర్థి, మాజీ మంత్రి అభ్యర్థి

అవతారిక

(4 వ పేజీ తరువాయి)

కావ్యము వ్రాయుటకు ఉపక్రమించెను. నన్నెచోడుడు కుమార సంభవములో (1-46) పేర్కొనెను. దీనివల్ల కావ్య కృతి జరుగును. రాజులు విన్నంతనూ అంకితముగా ఇవ్వబడిన కృతి కర్తలుగ ఉండలేదు. శ్రీనాథ గౌరన పెదవారులు కృతిని సంతానముగా భావించిరి. కృతిస్వప్నము ఒక కారణము స్వప్న వృత్తాంతము చెప్పిన వారిలో తిక్కన మొదటివాడు. తిక్కన హరిహరనాథుడు సాక్షాత్కరించి భారత రచనకు ప్రోత్సహించెను. ఎఱ్ఱన నృసింహ పురాణ రచన, కామినేని వెంగళనాయకునికి శ్రీరాముడు ప్రత్యక్షమై బహులాశ్వ చరిత్రకు కారణమయిరి. స్వప్న వృత్తాంత సన్నివేశము వివేక భావములోను గలదు. కీర్తిగా అను పామరునికి స్వప్నమున కనబడిన వ్యక్తి అనుగ్రహ కారణముగా Anglo saxon భాషలో పద్యము వ్రాసినట్లు కలదు-

He had been sleeping some time, When he was aware of a man in a vision standing near him he said "Sing me some thing me" ....caedmen began to sing. అవతారికలో గ్రంథావతారిక వలన తమకు సహకరించిన ప్రభువుల, మంత్రుల, దండనాయకుల, గురువుల, పితృ పితామహుల విషయములిందు అభివ్యక్తము. కృతిపతిపేర గ్రంథాంకితము రంగనాథ రామాయణము గ్రంథాంకితము కృతికర్త యొక్క కృతజ్ఞతకు, భక్తి నిదర్శనము. ఇందు మహమ్మదీయులయిన మల్కిభరాముడు గంగాధరుని తపతీసంవరణమునకు, అమీర్ ఖాన్ తెలగనీయయాతి చరిత్రకు కృతిపతులు. రాజాంకితము చేయుటకిష్టపడని పోతన నృసింహకవి మున్నగువారు తమకావ్యములను దైవాంకితములుచేసిరి. అవతారికలో కృతికర్త, కృతిభర్త వంశవర్ణన వలన తెలుగు కవుల చరిత్ర కృతిపతులయిన రాజులు, మంత్రులు కవులుగా వున్న విషయము వారి సాహితీ పోషణ, స్పష్టమగును. ఇందు రాజగుణములు, వంశావళివర్ణన, ప్రసిద్ధ పురుషుల చరిత్ర తెలుసుకొనవచ్చును. ఇందు కవుల గోత్రాదికములు తెలియును. శ్రీనాథ జక్కనలు తమ కావ్యగత కవితా విన్యాసములను, చిత్ర కవిత్వ, నానా విధావధానములను పేర్కొనిరి. శ్రీనాథుని భీమేశ్వర పురాణములో బెండపూడి అన్నయమంత్రి వంశమువారి కావ్యభక్తి నిపుణత, ధర్మనిరతిని, కేతన తిక్కన వంశమువారి త్యాగ ధర్మ, విద్యావివేకములను పేర్కొనిరి. దీనివల్ల తల రాజ వంశ వ్యక్తులు సూర్యచంద్ర వంశపు రాజుల చరిత్ర తెలుసుకొనవచ్చును. షష్ఠ్యంతములు అవతారికలో కృతిపతి యొక్క అభ్యుదయమును గూర్చి చెప్పు నామస్తోత్రావళి. దీని మూలకారకుడు నన్నెచోడుడు. సంస్కృతమున రాజాదులకు చతుర్థిని తెలుగుభాషానుగుణముగ షష్ఠిచే కృతిపతి అభ్యుదయమునకు తోడ్పడినది అవతారికలో కథారంభమునకు ముందు కథావతారిక గలదు. పాఠకుల చిత్తవృత్తిని కావ్యకథకు సన్నిహితము చేయుట దీని పుద్దేశము. నన్నెచోడుడు "పతితసంయుంబుగా గణాధీశ్వరు జననము దక్షక్రతు ధ్వంసనము" అని 12 కథావిషయములు పేర్కొనెను. కథా సూత్ర ప్రశంసవలన ఇది పురాణమా? ప్రబంధమా? కావ్యమా? స్వతంత్రమా? అను విషయము తెలియును.

(కొరవ వచ్చేవారం)

చిత్రసమీక్ష

(9 వ పేజీ తరువాయి)

కూతలు కారుల అరుపులు, రైల్వే గోల, టెలిఫోను రింగులు, జనం అలజడి, చేతి చప్పట్లు రేడియో పాటలు, హీరో, హీరోయిన్ సినిమా చూస్తున్నప్పుడు ఆ సినిమాలోని పాత్రల మాటలు ఇలా ఎన్నో శబ్దాలు వినొస్తాయి. అందువల్ల ఇది పూర్తి నిశ్శబ్దచిత్రం అని చెప్పడానికిలేదు.

ఈ సినిమాలో ఒక్క మాటలు లేవనే గాని ఒక సాదా తెలుగుసినిమాకు వుండవలసిన లక్షణాలన్నీ వున్నాయి. సెక్సు వుంది, ప్రేమ వుంది, కామెడీ, క్రైమ్ వున్నాయి, ఫాగుడుంది, బాల్ డాన్సు లున్నాయి, మేజిక్ వుంది. ఈ నాటి చిత్రాల్లోని స్పీడూ వుంది. అందులోనూ అన్ని భాషాచిత్రాల్లో ఆరితేరిన నటీనటులున్నారు, సామాన్యులనుగూడా రంజిలను చెయ్యగల సంగీతం దర్శకత్వముంది. సన్నివేశాల్లోని అంతర్లీనమైన భావాన్ని సంగీతభాషలో పలికించిన ఎల్. వైద్యనాథన్ సంగీతముంది. నటుల భావాలను బహిర్గతంచేసిన గౌరీశంకర్ ఛాయాగ్రహణముంది. ఇన్ని వుండగా మాటలు లేకపోతేనేమి? మాటలులేని సినిమా ఎలావుంటుందో అని ఆసక్తిగా చూడవచ్చిన ప్రేక్షకులు మాటల విషయం పట్టించుకోకనే సన్నివేశాలను అర్థంచేసుకొని ఆనందిస్తున్నారు. కాని ఈ మూకాభినయం అందరికి అర్థమవుతుందని చెప్పలేం. అర్థంకానివారికి అసంతృప్తి మిగులుతుంది.

ఈ చిత్రంకథ సంగీతం వ్రాసి దర్శకత్వం వహించారు ఇందులో మాటలు లేవుకాబట్టి పాత్రల పేర్లు తెలియవు.

పాత్రల సంబంధబాంధవ్యాలు వూహించు కోవాలింతే

ఒక నిరుద్యోగి (కమలహాసన్) "పుష్పక్"- అనే పెద్ద హోటల్లో దిగి వున్న ఒక త్రాగుబోతు (సమీర్ కక్కర్) పూర్తిగాత్రాగి రోడ్డు ప్రక్కన పడివుండటం చూస్తాడు తానూ విలాసవంతుడిగా కొన్ని రోజులు గడపాలనుకుంటాడు. త్రాగుబోతును మాయచేసి తన గదిలో బంధిస్తాడు. తాను త్రాగుబోతు గదిలో మకాం పెట్టాడు ఎదురుగదిలో దిగివున్న మెజీషియన్ కూతుర్ని (అమల) ప్రేమిస్తాడు త్రాగుబోతును చంపమని ఆతనికసూయడు (ప్రతాప్ పోతన్) ఒక రౌడీని (టినూ ఆనంద్)నియమిస్తాడు. ఇది తెలుసుకున్న నిరుద్యోగి, త్రాగుబోతును మోసుకొచ్చి యధాస్థానంలో వుంచుతాడు. అతని హత్యవిషయం ఉత్తరంద్వారా తెలుపుతాడు. త్రాగుబోతు త్రాగుడు మానేస్తాడు. ఎన్నోరోజులనుండి దూరంగా వుంచిన భార్యను (రమ్య) స్వీకరిస్తాడు. నిరుద్యోగి ప్రేమ ఫలించదు. మరలా ఉద్యోగ అన్వేషణలో పడిపోతాడు.

భాషతో నిమిత్తంలేని ఈ చిత్రాన్ని అన్నిభాషల్లో చిత్రంపేరు, టైటిల్సు మార్చి దేశమంతా విడుదలచెయ్యదలచిన సింగీతం సాహసం మరింత మెచ్చుకో తగింది. ఈ చిత్రాన్ని ఇటలీలో జరిగే "మిలాన్ ఫిలిం ఫెస్టివల్"' ప్రదర్శించేందుకు ఎన్నికచేయటం గమనార్హం. *

మద్రాసు వార్తలు

(9 వ పేజీ తరువాయి)

'తెలుగుదేశం' ప్రభుత్వంచేత బాధితులైన స్టూడియో అధిపతులు అక్కినేని, కృష్ణ. వీరిద్దరూ కలిసికట్టుగా 'తెలుగుదేశం' మీద ధ్వజమెత్తుతారా? లేక వేర్వేరుగా ధ్వజమెత్తుతారా అనేది కాలం నిర్ణయించవలసిఉంది. కృష్ణమాత్రం ఎన్. టి. ఆర్ నాయకత్వంలో రాష్ట్రపాలన గురించి తరచు తూర్పారపడుతూనే ఉన్నారు. రాష్ట్రంలో సంభవించే పరిణామాలు తెలుగు చిత్రరంగంలో ఎలాంటి పరిణామాలు తెస్తాయో ఇప్పటికీ దురూహ్యంగా ఉంది. అక్కినేని, కృష్ణలకు మద్దతునిచ్చే సినిమారంగ ప్రముఖులు లేకపోలేదు.

మరో నెల్లూరీయుని చిత్రం

"శిరాయిదాదా" సూపర్‌హిట్ చిత్రమైంది. మళ్ళీ ఎ. కోదండరామిరెడ్డి, నాగార్జున కాంబినేషన్‌లో శ్రీ కామాక్షి కమర్షియల్స్ అధినేత డి. శివప్రసాద్ రెడ్డి వచ్చే జూన్‌నుంచి ఒక చిత్రాన్ని నిర్మిస్తారు. ఇందులో నాగార్జున సరసన తొలిసారిగా రాధ నాయికగా నటించబోతూంది.

కల్యాణి కంబైన్స్ "పృథ్వీరాజ్"

నెల్లూరీయులు కల్యాణి కంబైన్స్ అధినేతలు నిర్మిస్తున్న "పృథ్వీరాజ్" చిత్రానికి ఇటీవల బెంగుళూరులో ఎన్నో సన్నివేశాలు చిత్రీకరించబడ్డాయి. కృష్ణంరాజు, మురళీమోహన్, జయసుధ, గౌతమి, బాలయ్య, తులసిరాం, జెనర్లీ పాల్గొన్నారు. పాటలు: సీతారామశాస్త్రి. సంగీతం: సత్యం. కెమెరా: జానీలాల్. కళ: వేణుగోపాల్. మాటలు, దర్శకత్వం: పేరాల.

శోభన్‌బాబుతో నెల్లూరీయుల చిత్రం

నెల్లూరీయులు సి. శ్రీధర్‌రెడ్డి, కె. వెంకటేశ్వరరావు జనవరినుంచి నిర్మించే ఎస్. ఆర్. ఆర్ట్స్ చిత్రంలో

కోటిబాబు నరసన రాధికోపాటు మరో అగ్రతార నాయికగా నటిస్తుంది రచన: సత్యమూర్తి, సంగీతం: చక్రవర్తి, కెమెరా: విజయ్ దర్శకత్వం: కోడి రామకృష్ణ.

ఎస్. గోపాలరెడ్డి చిత్రం "మురళీకృష్ణుడు"

నాగార్జున హీరోగా కోడి రామకృష్ణ దర్శకత్వంలో భార్గవ్ ఆర్ట్ ప్రొడక్షన్స్ ఎస్. గోపాలరెడ్డి నవరసభరితంగా నిర్మిస్తున్న "మురళీకృష్ణుడు" చిత్రం జనవరిలో జరిగే పాటల చిత్రీకరణతో షూటింగ్ పూర్తిచేసుకుంటుంది. రజని, మోహన్‌బాబు, గొల్లపూడి మారుతీరావు, రావికొండలరావు, శుభలేఖ సుధాకరు జానకి, వై. విజయ చంద్రిక, అనిత నటిస్తున్నారు. మాటలు: గణేశ్‌పాత్రో. సంగీతం: కె. వి. మహదేవన్. కెమెరా: కె. ఎస్. హరి. కళ: కె. రామలింగేశ్వరరావు. కూర్పు: కె. సత్యం. భార్గవ్ ఆర్ట్ ప్రొడక్షన్స్‌వారి ఇదివరకటి చిత్రాలలాగే "మురళీకృష్ణుడు" చిత్రంకూడా చక్కని కథ. చక్కని కథనం, వీనులవిందైన సంగీతంతో సర్వజనాకర్షణీయంగా తయారవుతూంది. గోపాలరెడ్డికి ప్రజల నాడి బాగా తెలుసు! ★

ఊరు - పేరు

(4 వ పేజీ తరువాయి)

మనుజులు వృద్ధిపొందుట చూచి యజ్ఞం చేస్తారు ఆ యజ్ఞానికి రుద్రుడుకూడా వస్తాడు. రుద్రునికి సత్కారం జరుగలేదు. హవిస్సులు అతనికి యివ్వలేదు రుద్రునికి కోపం వస్తుంది. అతని శరీరంనుండి భూతపిశాచములు పుట్టాయి. రౌద్రాస్త్రము ప్రయోగించబడుతుంది. వెంటనే దక్షుడు విష్ణుమూర్తిని ప్రార్థించాడు. విష్ణుమూర్తి నారాయణాస్త్రమును ప్రయోగించాడు వీరి యుద్ధాన్ని చూచి బ్రహ్మ వచ్చి విష్ణు రుద్రులను శాంతపరుస్తాడు. దేవతలు రుద్రునకు హవ్యభాగమిచ్చుటకు అంగీకరిస్తారు. దేవతలు దక్షుని కలసి మేము పశుప్రాయులమైనాము నీవు మమ్ములను కాపాడుమని రుద్రుని ప్రార్థిస్తారు. అందుకు రుద్రుడు సంతోషించి వారితో "దక్షుని యజ్ఞమును కాచి పశుప్రాయులైనారు మీరు" "మిమ్ములను రక్షించుటవలన నేటినుండి పశుపతి అని పేరున పిలువబడుదునని వారికి చెబుతాడు".

బ్రహ్మ 'పశు'రూపములనున్న పార్వతిని రుద్రునికి యిస్తాడు.

మరొక గాధ

కల్పాదిని బ్రహ్మ సృష్టి చేయబోవుచుండగా ఒకబాలుడు పుట్టి ఏడ్చాడు. అతని పేరు రుద్రుడు ఎందుకయ్యా నీవేడుస్తున్నావని బ్రహ్మ అతనిని అడిగాడు. నాకు పేరు పెట్టుమని బ్రహ్మను ఆ బాలుడు కోరాడు. బ్రహ్మ అతనికి బ్రహ్మ రుద్రుడని పేరుపెట్టాడు బాలుడు మళ్ళీ ఏడ్చుట చూసి అతనికి బ్రహ్మ ఏకాదశ పేర్లు పెట్టాడు. అవి యివి. బ్రహ్మ, ఈశానుడు, పశుపతి, భీముడు, ఉగ్రుడు, మహాదేవుడు అని పేర్లు పెట్టాడు. ★

శ్రీ సాయి

సంగీత విద్యాలయము

(పెద్దపోస్టాఫీసు వద్ద)

మధ్వపతివారివీధి, నెల్లూరు-1.

కర్ణాటక సంగీతమునందు గాత్రము, వీణ, వయోలిన్లలో ప్రభుత్వ పరీక్షలకు శిక్షణ ఇవ్వబడును

గమనిక: వీణావాద్యమునందు మంచి పాండిత్యము కలిగిన ఉపాధ్యాయిని కావలెను.

SUGUNA

అత్యుత్తమమైన మోటార్లు

సుగుణా

మన్నికగల పంపుసెట్లు

సుగుణా

Phones:5189, Res:5152

M/s. మూర్తి ఇంజనీరింగ్ కం.

మద్దిలారుపేటరోడ్డు-నెల్లూరు-1

Raasi sanitaryware

Beautiful Bathrooms are made with it.

Exclusive Stockist

Raasi Ceramic Industries Limited

Dealers: Stoneware Pipes & Fittings C.P. Bathroom Fittings A.C. Pipes & Fittings C.I. Pipes & Fittings G.I. Pipes & Fittings

DEVARAYA AGENCIES

PHONE 4343

35%

గొప్ప తగ్గింపు

ఖాదీ భాండారు

కాపువీధి-నెల్లూరు.

(అలంకార్ హాలు ఎదుట)

క్రిస్టమస్, సంక్రాంతి పండుగల సందర్భమున ఖాదీ వస్త్రములపై రూ 1.కి 35 పైసలు 16-12-87 తేది నుండి 16-1-88 వరకు రిబేటు ఇవ్వబడును.

గమనిక: నెల్లూరు టౌనులో గవర్నమెంటు వారిచే అనుమతి పొందిన భాండారు ఇది ఒక్కటేనని గమనించ కోరుచున్నాము.

-మేనేజరు

కావలి సబార్డినేట్ జడ్జికోర్టులో

E. P. 38/84

O. S. 52/71

టి. మాలకొండయ్య, టి. కోటేశ్వరరావు అండ్ కంపెని

1) వాళ్ళాను మాలకొండయ్య

2) తటవర్తి కోటేశ్వరరావు -డి.హో.

వల్లా నరసింహ్మనాయుడు S/o. కొండయ్య, కొండాపురం, నెల్లూరు జిల్లా -జె. డి.

అనువారికి

ఈ నంబరున జ. పి. పె ద్యూ ల దాఖలా ఆస్తిని అనగా జప్తి చేయబడిన ఆస్తికి యేలం షరతులు నిర్ణయించుటకు గాను CPC O 21-R 66 ప్రకారం నోటీసు నిమిత్తం తేది 23-12-87 వాయిదా వేయబడియున్నది. ఆ దినం నీవు పగలు 10 గంటలకు కోర్టువారి ఎదుట హాజరయి నీతగల ఆక్షేపణలు తెల్పుకోవలసి యున్నది. లేనియెడల నీ పరోక్షమందు యక్సపార్టీగా తీర్మానించబడును.

-వై. జానకిరామయ్య, అడ్వకేటు

జాతకములు-ముహూర్తములు

కంప్యూటరితో జాతకములువ్రాయుట చెప్పుట, దాని ముహూర్తములు, శంకుస్థాపన, గృహప్రవేశ ముహూర్తములు పెట్టబడును.

మత్స్యయంత్రములు

వాస్తు సరిలేని ఇండ్లకు వాస్తుదోషం గలఇండ్లకు, కట్టి 30 సం॥లపైగా అయిన ఇండ్లకు మత్స్య యంత్రములు వేయించుకొనిన దోష నివృత్తి అగును. వివరములకు:

స్వ వతి (శాస్త్రి - సిద్ధాంతి)

శ్రీ భవాని I.T.I. కాంపౌండులో

రంగనాయకులపేట, నెల్లూరు

మా ఖాతాదారులకు - శ్రేయోభిలాషులకు-నెల్లూరు పురజనులకు



పూర్ణా బేకరి వారి

క్రిస్టమస్ మరియు నూతనసంవత్సర
శుభాకాంక్షలు

క్రిస్టమస్ స్పెషల్

చాక్లెట్ కేక్

గమనిక : జీడిపప్పు + ద్రాక్షలతో తయారుచేయబడి
స్పెషల్ గోల్డ్ బాక్స్‌లలో మాత్రమే
సప్లయి చేయబడును.

పూర్ణ బేకరి
విజయగోపాలపురం, నెల్లూరు-2
ఫోన్ : 3496



•• ఉత్తరక్రియలు

మా అబ్బాయి

పి. వేణుగోపాలరెడ్డి I.P.S.

(Asst. Post Master General, Madras)

మనుమరాలు

హేమసుప్రియ

12-12-87 తేది అకాలమరణం చెందినారు.

వారి ఉత్తరక్రియలు

23-12-87 తేది బుధవారం శిలాప్రతిష్ఠ

24-12-87 తేది బేస్తవారం శుభస్వీకరణం (పెద్దకర్మ)

చిల్లకూరు మండలం బల్లవోలులో జరుగును.

వంజేరు కోదండరామరెడ్డి
కంట్రాక్టర్, తిరుపతి.

Edited, Printed & Published by I. Dalandra Prasad at the Zamin Ryot Press, Nellore-524001